ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -60 పేజీలు - 08 వెల - 06/-
గురువారం 12 జూన్ 2025

# నేడే తల్లికి వందనం



కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది



## 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు

**ఈ సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం ప్రారంభం**

**తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం**

**ఈ పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ. 8,745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం**

అమరావతి, **జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :** సూపర్ సిక్స్ హామీల్లో మరో కీలక పథకం అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున నిధులు విడుదల చేయనుంది. మొత్తం 67,27,164 మంది విద్యార్థుల తల్లులకు రూ.8,745 కోట్లు ఈ నెల 12న జమ చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కాగా, మరుగుదొడ్ల నిర్వహణ నిధికి రూ.1,000, పాఠశాల నిర్వహణ నిధి కోసం మిగతాది 2లో...

### అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో

# కృష్ణంరాజు అరెస్ట్

**భీమిలి గోస్తనీనది సమీపంలో కృష్ణంరాజును అదుపులోకి తీసుకున్న తుళ్లూరు పోలీసులు**

**అసభ్యకర వ్యాఖ్యల కేసులో కృష్ణంరాజు ఏ1 నిందితుడు**

**సాక్షి టీవీ చర్చలో "అమరావతి వేశ్యల రాజధాని" అంటూ కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్య**

**ఇదే కేసులో ఇప్పటికే సాక్షి కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, రిమాండ్**

**రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు, పలుచోట్ల కేసులు నమోదు**



అమరావతి, **జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :** రాజధాని అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో, అసభ్యకర వ్యాఖ్యల కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కృష్ణంరాజును భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను విచారణ నిమిత్తం మంగళగిరికి తరలిస్తున్నట్లు సమాచారం.
వైసీపీ అనుబంధ సాక్షి టీవీలో ప్రసారమైన ఓ చర్చా కార్యక్రమంలో జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అందులో పాల్గొన్నమిగతాది 2లో...



### దేశంలో 7వేలకు పైగా

# కోవిడ్ కేసులు

☛ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

☛అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ,జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :**దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసు లు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మిగతాది 2లో...

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో

# రైతుల ఆత్మహత్యలు

గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన

మా హయాంలో రైతులకు స్వర్ణయుగం

రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం

పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్

కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం



ఒంగోలు, **జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :**రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు.మిగతాది 2లో...

# యువతలో వ్యాపార నైపుణ్యాభివృద్ధి

**సైయెంట్, ఏఐసీటీఈల సహకారం**

**లోకేశ్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం**



,అమరావతి, **జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :**
యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధిలో సహకారం కోసం ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ సైయెంట్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ)తో రాష్ట్ర ప్రభుత్వం త్రైపాక్షిక ఒప్పందం చేసుకుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ సమక్షంలో బుధవారం మిగతాది 2లో...

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..



☛తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను

☛తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే

☛తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి

☛హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు

☛మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :**

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలం గాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండి పడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటా యింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం నిర్మాణం



☛వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం

☛త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు

☛ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత

☛50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్

☛కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

**హైదరాబాద్, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది మిగతాది 2లో...

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు



(మొదటి పేజి తరువాయి)

రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది
రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.



# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజి తరువాయి)

7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లోకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లోకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# యువతలో వ్యాపార నైపుణ్యాభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

ఉండవల్లిలోని నివాసంలో ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. నగర ఆధారిత ఇన్నోవేషన్లు, క్లస్టర్లు ప్రారంభించేందుకు సైయెంట్, ఏఐసీటీఈ సహకారం అందిస్తాయి. విశాఖపట్నం నుంచి సహకారాన్ని ప్రారంభిస్తారు. ఈ ఒప్పందంతో విద్యా సంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడిదారుల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించేలా చేస్తారు. సృజనాత్మకత, పరిశోధన అంశాలపై ఐ-కేఆర్, ఐ-కేఫ్ అనే కేంద్రాలను ప్రారంభిస్తారు. క్లస్టర్ స్థాయి సదస్సులు, మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఒప్పందం అమలు కోసం నోడల్ విభాగంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ పనిచేయనుంది. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు గణేశ్ కుమార్, భరత్ గుప్తా, సైయెంట్ ఫౌండర్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఏఐసీఈటీ వైస్ చైర్మన్ అహయ్ జేరే, ఇతర ప్రతినిధులు పీఎన్ఎసవీ నరసింహం, దీపన్ సాహు పాల్గొన్నారు.

# కృష్ణంరాజు అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)

కృష్ణంరాజు "రాజధాని అమరావతి వేశ్యల రాజధాని" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రసారమైన వెంటనే రాష్ట్ర ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులతో పాటు సాక్షి యాజమాన్యం కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల ఆందోళనలు జరిగాయి.ఈ వ్యాఖ్యలపై రాజధాని ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు పోలీస్ స్టేషన్లలో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించింది. తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఈ విషయాన్ని జాతీయ మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు.ఇదే కేసులో, సాక్షి టీవీ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయనకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. తాజాగా కృష్ణంరాజు అరెస్టుతో ఈ కేసులో దర్యాప్తు మరింత ముమ్మరం కానుంది.

## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేద న్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# విశాఖలో ఏవియేషన్ వర్సిటీ

### పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు ప్రతిపాదన

అమరావతి, **జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :** విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. దానికితగ్గ పరిశీలన చేయాలని కోరారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల పనుల పురోగతిపై వెలగపూడి సచివాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. దీనికి కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ విమానాశ్రయం టెర్మినల్ భవనం డిజైన్‌లు అత్యంత ఆకర్షణీయంగానూ, విభిన్నంగానూ ఉండాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారిని అనుసంధానం చేసేలా ర్యాంప్ నిర్మాణం ఉండాలని సూచించారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్‌లు, ప్రయాణికుల లాంజ్‌లు ఇలా అన్ని నిర్మాణాల్లోనూ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చూడాలన్నారు. కూచిపూడి నృత్యభంగిమ చిత్రాలు, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్‌లు రూపొందించాలని చెప్పారు. నిర్దేశిత గడువులోగా వీటిని పూర్తి చేయాలన్నారు.కడప, రాజమండ్రి టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని చంద్రబాబుకు రామ్మోహన్‌నాయుడు వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటీ రిపోర్టుపై పనిచేస్తున్నామని చెప్పారు. అమరావతి విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూపరిశీలన జరుగుతోందని, దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలోనే నివేదిక ఇస్తుందన్నారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తయితే తదుపరి పనులు చేపడతామని చెప్పారు. విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశంలో వివిధ నగరాలకు కనెక్టివిటీని పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులను నడిపేందుకు ట్రూజెట్ సంస్థ ముందుకు వస్తోందన్నారు. మరోవైపు విజయవాడ-సింగపూర్, తిరుపతి-మస్కట్ మధ్య కూడా త్వరలోనే విమాన సర్వీసులు కూడా మొదలు కానున్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఖతార్ ఏవియేషన్ ఎండీ సిద్ధంగా ఉన్నారని వివరించారు.

# నేడే తల్లికి వందనం

మరో రూ.1,000 చొప్పున మినహాయించి మిగిలిన రూ.13వేలు ఖాతాలో జమ చేయాలని నిర్ణయించారు. ఈ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సమీక్షించారు. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయాలన్నారు. పథకానికి నిధుల ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సీఎం ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన విద్యార్థులతో పాటు ఒకటో తరగతిలో, ఇంటర్ ఫస్టియర్‌లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు కూడా పథకం అమలు చేయాలని స్పష్టం చేశారు. పథకం అమలులో ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. సాంకేతిక కారణాలతో ఎవరైనా విద్యార్థుల పేర్లు లేకపోతే దరఖాస్తుకు అవకాశం కల్పించి, నిధులు విడుదల చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా, గత వైసీపీ ప్రభుత్వం చివరిసారిగా 2023లో 'అమ్మ ఒడి' పథకం అమలు చేసింది. అప్పట్లో 83,15,341 మంది విద్యార్థులకు సంబంధించి 42,61,965 మంది తల్లులకు రూ.6,392.94 కోట్లు విడుదల చేసింది.

# ఫీజులు తీసుకుంటుంది ఒకరు సర్టిఫికెట్లు ఇస్తుంది మరొకరు

## నగరంలో హైడ్రామా నడుమ నడుస్తున్న జూనియర్ కాలేజీ వ్యవహారం







**కర్నూలు ప్రతినిధి జూన్ 11 రిపబ్లిక్ న్యూస్**
కర్నూలు నగరంలోని మద్దూర్ నగర్ లో ఉన్నటువంటి మాస్టర్స్ జూనియర్ కాలేజీ కి ఉన్నటువంటి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుమతులను తప్పుదోవ పట్టిస్తుంది తన అనుమతులను వేరొకరు ఎన్లైటెన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారికి దారాదత్తం చేసింది దీంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది విషయం తెలుసుకున్న గత రీజినల్ ఇంటర్మీడియట్ అధికారి గురువయ్య శెట్టి ఎటువంటి అనుమతులు లేకుండా జూనియర్ ఇంటర్లో అడ్మిషన్లు అంటూ ప్రచారాలు నిర్వహిస్తున్నటువంటి ఎన్లైటెన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారికి హెచ్చరికలు జారీ చేశారు మీరు అలాగే ప్రచారాలు కొనసాగిస్తే ఖచ్చితంగా పోలీసు కేసులు నమోదు చేసి మీపై కఠిన చర్యలు తీసుకుంటామని కానీ అవేమీ పట్టించుకోకుండా మాస్టర్స్ జూనియర్ కాలేజీ వారి అనుమతులతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొని ఫీజులు మరియు స్టాప్ అంతా ఎన్లైటెన్ వారే ఉంటూ కేవలం సర్టిఫికెట్లు మాత్రం మాస్టర్స్ జూనియర్ కాలేజీ నే ఇస్తుందని వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు చెబుతున్నారు ఇది కూడా వారు అడిగితేనే చెబుతున్నారు లేదు అంటే ఇది ఎన్లైటెన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఒక భాగమని వీరివి వివిధ




కాలేజీలు ఉన్నాయి అని ఇది ఒక పెద్ద సంస్థ అంటూ బడాయిలకు వెళుతూ వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అడ్మిషన్లు చేపడుతున్నారు. దీని కొరకు నగరంలో ఒక వ్యాను విపరీతమైన పబ్లిసిటీ చేసింది ఒక వారం రోజులుగా ఈ ప్రచార వ్యాను ధర్నా చౌక్ వద్ద ఉన్న మ్యూజియం దగ్గర ఎటువంటి అనుమతులు లేకుండా పార్క్ చేసి ఉండింది ఇక్కడ విషయం ఏంటంటే ఎన్లైటెన్ కు మరియు మాస్టర్స్ జూనియర్ కాలేజీకి ఉన్న ఒప్పందాలు ఏమో కొద్దిసేపు పక్కన ఉంచితే వీరి మధ్య ఏదైనా తగాదాలు వచ్చి సంవత్సరంలో ఏరోజైనా వీరిరువురిలో ఎవరు తప్పుకున్న విద్యార్థుల భవితవ్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు విద్యార్థుల జీవితాలను ఫణంగా పెట్టి వీరు చేస్తున్న డ్రామా అంతా ఇంతా కాదు కేవలం ఫీజుల దోపిడీఏ ముఖ్య ఉద్దేశమా దేనికొరకు ఈ గారడీలు ఇదంతా జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి తెలిసిన ఎందుకు చర్యలు తీసుకోలేదు గతంలో పనిచేసినటువంటి అధికారి ఏదైనా చీకటి ఒప్పందాలకు తలొగ్గారా అలా చేసి ఉంటే పిల్లల భవిష్యత్తుకు గ్యారెంటీ ఏది? వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి అనర్థత కలిగినటువంటి మరియు ఒక కాలేజీ పేరుతో వేరొకరికి అడ్మిషన్ల కొరకు ఇచ్చిన కాలేజీ యాజమాన్యంపై మరియు తీసుకున్న వారిపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు మరియు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు దృష్టిసారించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## గ్రామాల అభివృద్ధికి కట్టు బడి ఉన్నాం.

### -ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 11)**
గత వైసీపీ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ లో వేల కోట్ల రూపాయల దుర్వినియోగనికి పాల్పడింది 2028 కళ్ళ ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తాం మని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు. ఆస్పరి మండలంలోని డి.కోటకొండ గ్రామంలో నాబార్డు నిధులు రూ 1.20 కోట్లతో కోటకొండ నుంచి చిన్న పెండేకల్లు గ్రామం వరకు రోడ్డు పునర్నిర్మానంతో పాటు ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులు రూ.6.70 కోట్లతో ఆలూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీ.సీ రోడ్ల నిర్మాణానికి ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి వీరభద్ర గౌడ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ లో వేల కోట్ల రూపాయల దుర్వినియోగనికి పాల్పడిందని విమర్శించారు.. జగన్ పాలనలో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపట్టడం తో పాటు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు... గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామాని , గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆస్పరి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## జీజీహెచ్‌లో పలు ఓపి విభాగాల సర్ప్రైజ్ విజిట్

**కర్నూలు, ప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**



ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ.. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు ఓపి విభాగాలైన మెడికల్, డెంటల్, ఈఎన్టీ, జనరల్ సర్జరీ, మరియు ఎమర్జెన్సీ విభాగాలకు సర్ప్రైజ్ విజిట్ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు రిజిస్టర్ మరియు ఈ హాస్పిటల్ మాడ్యూల్ డేటా ఎంట్రీ, వైద్యులు సమయపాలన పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి వైద్యులు సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఓపిలకు వచ్చే పేషెంట్లు రిజిస్టర్ ను పరిశీలించి ఈ హాస్పిటల్ లో పేషెంట్లు సంబంధించిన %వ% మాడ్యూల్ ఎంట్రీ అయ్యేటట్లు చూసుకొని ఏది మిస్ కాకుండా పక్కడ్బందీగా అమలు అయ్యేటట్టు చూసుకోవాలని హెచ్?ఓడి లకు ఆదేశించారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ విభాగానికి సర్ప్రైజ్ విజిట్ చేసి ఈ హాస్పిటల్ మాడ్యూల్ లో ఒపి మరియు ఐపి ఎంట్రీ అయ్యేటట్లు చూసుకోవాలి అని అన్నారు. అనంతరం క్యాజువాలిటీకి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలోనీ అన్ని విభాగాలలో ఈ హాస్పిటల్ ఓపి మరియు ఐ పి కి సంబంధించిన ఈ మద్యూల్ ఎంట్రీస్ కంపల్సరీ అయ్యేటట్టు చూసుకోవాలి అని హెచ్వోడీలకు ఆదేశించారుఈ కార్యక్రమానికి ఆసుపత్రి CSRMO, డా.వెంకటేశ్వరరావు, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి, డా.రాజశేఖర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్

## ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

### కిశోర బాలికల సాధికారత మన అందరి బాధ్యత -మంచి ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ:-వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ

**పాములపాడు జూన్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామ సచివాలయాల పరిధిలో కిషోరి వికాసం -వేసవి సెలవుల ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా కిషోర బాల బాలికలతో, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. . ఈ కార్యక్రమం మాత శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై, బాలల హక్కులు, బాలల అక్రమ రవాణా, బాలికలకు రక్తహీనత రాకుండా పోషకాహారం తీసుకోవాలని, పలు అంశాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు, అవగాహన ర్యాలీకి, మరియు యోగా శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు తల్లిదండ్రులు ఎవరు కూడా బలవంతంగా పెళ్లిళ్లు చేయకూడదని, ఇది చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్య వివాహాల నివారణ దిశగా ప్రతి



ఒక్కరూ కృషి చేయాలనీ, కౌమార సంక్షేమంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం అని అన్నారు. పిల్లల ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం మరియు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారి ఉన్నత విద్యకు మద్దతు ఇవ్వడం, ఆశయాల సాధనకు అండగా నిలబడడం,ఇంట్లో, సమాజంలో సురక్షితమైన వాతావరణం కల్పించడంలో తల్లిదండ్రుల కీలక పాత్ర గురించి అవగాహన కల్పించారు. ప్రతి కౌమార బాలికలకు ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామాలలోని బాలికలు, తల్లులు తప్పక పాల్గొని, బాల్య వివాహాలకు నిర్మూలనకు, బాలల విద్య హక్కుల కోసం మనమందరం కృషీ చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సచివాలయ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ బాను బి, హెల్త్ సిబ్బంది సి హెచ్ ఓ-ఎం.నాగ భారతి, హెచ్ ఏ(ఫిమేల్) బి.రమణమ్మ, ఆశ వర్కర్లు ఎస్. రమాదేవి, టి.విజయమ్మ, కే.మల్లేశ్వరి బాయి, బి.జయంతి, ఎస్తేర్ రాణి,అంగన్వాడీ కార్యకర్తలు బి.మహాలక్ష్మి, ఎం. నాగమణి బాయి, కే.పద్మావతమ్మ, డి.రహమత్ బి, ఎం.భాగ్యలక్ష్మి, కె. వెంకటేశ్వరమ్మ,, కిశోర బాలికలు, వారి తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు









**మంత్రాలయం జూన్ 12(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం నియోజకవర్గం లోని నాలుగు మండలాల ప్రజలు అందరూ సంతోషంగా ఏరువాక పౌర్ణమి పండుగ ను జరుపుకున్నారు.కోసిగి లోని ఎద్దులను డప్పు మేళాలతో ఇంటి దగ్గర ఎద్దులకు రంగు రంగుల కలర్ వేసి పూలమాలలు, రబ్బర్ బెలూన్ లు, కాళ్లకు నల్లటి తాడు, కట్టి ఎద్దులను విధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళి కోసిగయ్య స్వామి దేవాలయం కు తీసుకెళ్లి స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి ఎద్దులను ఊరేగిస్తారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి





**ఆలూరు : ప్రతినిధి జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**ముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్షా పట్టుదలతో ఆయన ఆధ్వర్యంలో అలాగే యువనేత శ్రీ.నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ద్వారా మనరాష్ట్ర ప్రజల ఆశీస్సులతో టిడిపి కూటమి ప్రభుత్వ టిడిపి ంజనసేనంబిజెపి)అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా. గురువారం ఉదయం 10.00 గంటలకు మన ఆలూరు తాలూకా ముద్దుబిడ్డ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజాభి మాననేత నియోజకవర్గ టిడిపి ఇంచార్జి .బి.వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో ఆలూరు పట్టణంలో భారీఎత్తున విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం జరుగును ఈకార్యక్రమంలోఆలూరు నియోజకవర్గ ఆరు మండలాల కూటమి ప్రభుత్వ నేతలు కార్యకర్తలు టిడిపి కన్వీనర్లు,క్లస్టర్,బూత్,యూనిట్ టిడిపి ఇన్చార్జులు టిడిపి సర్పంచ్ లు ఎంపీటీసీలు జడ్పిటిసిలు లు ఎంపీపీలు,వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర,జిల్లా మరియుతాలూకా స్థాయి వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు,కార్యకర్తలు అలాగే తెలుగుయువత, ఐటిడిపి, టిఎన్?ఎస్?ఎఫ్?, టిఎన్?టియుసి, టిడిపి, శోషల్ మీడియా,మహిళా సంఘాలు అలాగే టిడిపి అనుబంధ సంఘాల పసుపు సైనికులు, కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుంది.ఎస్ఎఫ్ఐ




**కర్నూలు ప్రతినిధి జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)** విద్యారంగ సమస్యల పైన ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీసులో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుందని పండగలు చేసుకుంటున్నారని కానీ విద్యార్థులు మాత్రం ఈ సంవత్సర కాలంలో ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా దాదాపు 6 వేలకోట్ల బకాయలు ఉన్నాయని దానిద్వారా విద్యార్థులు పరీక్షలు రాయాలన్నా టిసిలు తీసుకోవాలన్న చాలా ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం మాత్రం పెండింగ్లో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం 17 ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్మాణం చెరిపడితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పది మెడికల్ కాలేజ్ లను ప్రైవేటుపరం చేయడంతో విద్యార్థులు ప్రజలు ప్రభుత్వ విద్యకు, వైద్యానికి దూరం అవుతారని కాబట్టి ఈ నిర్ణయని వెనక్కి తీసుకోవాలని అన్నారు. నిత్యం వలసలకు నిలయంగా మారిన కర్నూలు జిల్లాలకు ప్రత్యేకమై నిధులు కేటాయించి వలసల నివారణ చేయాలని విద్యార్థులకు స్పెషల్ స్కాలర్షిప్ పేరుతో 20 వేల రాయలు ఇవ్వాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్లు, కేజీబీవీలు, గురుకులాలు ఎక్కువ సీట్లు పెచ్చటం లేదా కొత్తగా ఏర్పాటు చేయటమైన చేయాలన్నారు. ఉన్నత విద్య విషయానికి వస్తె రాయలసీమ యూనివర్సిటీ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు కేటాయించకపోవటం వల్ల చాలా వెనుకబడిందన్నారు. కాబట్టి ఇప్పటికైనా నిధులు కేటాయించి ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రంలోని విద్యార్థులందరిని కలుపుకొని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి, ఉదయ్, శ్రీను జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంయుక్త, జిల్లా నాయకులు కాజా, అబ్బుబకరు, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## రేడియో స్టేషన్ ఎదుట కూడలిలో స్పీడ్ బ్రేకర్లు వేసి ప్రమాదాలను అరికట్టాలి

### పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం

### :R&B ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు



**కర్నూలు ప్రతినిధి జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు వై జంక్షన్ నుండి కోడుమూరు వరకు కొత్తగా వేసిన రోడ్డు మధ్యలో ట్రాఫిక్ డివైడర్ ఎత్తుగా ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్పీడ్ బ్రేకర్లు వేసి ప్రమాదాలను అరికట్టాలని కోరుతూ రిచ్ మండ్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్ పీటర్, డి సునీల్,పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎస్ అన్వర్ భాషల ప్రతినిధి బృందం రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు. వీడియో స్టేషన్ సమీపంలోని ఐదు కాలనీలకు వెళ్లే వంద అడుగుల రోడ్డు ఎదుట రోడ్లు భవనాల శాఖ వారు ఎత్తయిన ట్రాఫిక్ డివైడర్ వేశారని దీనివల్ల అటువైపు నుంచి వచ్చేవారు కనపడకపోవడంతో రోజు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. రేడియో స్టేషన్ ఎదుట కూడలిలో కనీసం ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు. వెంటనే స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని కోరారు. ఆర్ అండ్ బి ఇంజనీర్ సురేష్ బాబు మాట్లాడుతూ రియల్ స్టేషన్ కూడలి నీ పరిశీలించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ తెలిపారు.

## 14 న స్టూడెంట్ బస్సు పాస్ కౌంటర్లు

**కర్నూలు ప్రతినిధి జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**




2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్త స్టూడెంట్ పాసులకు సంబంధించి సర్వర్ అప్డేట్ జరుగుతున్న కారణంగా, స్టూడెంట్ బస్ పాస్ కౌంటర్లు 12.06.2025 %ఁ% 13.06.2025 రెండు రోజులు తెరవబడవు. 14.06.2025 నుండి కొత్త పాసులు కౌంటర్ల నందు ఇవ్వబడును. విధ్యార్థులు ఆన్ లైన్లో రిజిస్టర్ చేసుకొని కొత్త పాసులు కౌంటర్ల నందు తీసుకోగలరు.కావున విధ్యార్థుల సౌకర్యార్థం ఈ సమాచారాన్ని మీ పత్రికలో ప్రచురించవలసిందిగా కోరడమైనది.టి.శ్రీనివాసులు-జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ.పి.పి.టి.డి

# కూటమి ప్రభుత్వం అభివృద్ధికి శ్రీకారం

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం, అర్బన్ జూన్ 11 ( రిపబ్లిక్ న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

అనంతరం ఒక ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. నగరంలో సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. నగరంలోని 80 అడుగుల రోడ్డు మార్గంలో కోటి రూపాయల జడ్పీ నిధులతో అయ్యప్ప స్వామి ఆలయం వరకు నూతన రోడ్డు ప్రారంభోత్సవం జరిగిందన్నారు రుద్రంపేట పంచాయతీలోని సవేరా ఆసుపత్రి వద్ద రూ .50 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భైరవ నగర్ ఎక్స్ టెన్షన్ లో రూ.50 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్ల ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలోనే 36 వేల కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. నగరంలో ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని దగ్గుపాటి అన్నారు. ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందిస్తున్నామని అలాగే 16 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తైందని దాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రూ .50కోట్ల రూపాయల మున్సిపల్ నిధులతో రోడ్డు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నగరంలో గత ఐదేళ్లలో పార్కులను అధ్వానంగా మార్చారని వాటిని కూడా పూర్తిగా మార్చి వేస్తున్నామన్నారు. సూర్య ఘర్ పేరుతో సోలార్ పవర్ ఇంటింటికీ అందించే విధంగా అలాగే రైతులకు సోలార్ మోటర్లు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుంటున్నారన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నామని.ఏపీని ప్రపంచ పటంలో రోల్ మోడల్ గా మారుస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

## యం.యం.డి.ఇమామ్ కాంగ్రెస్ పార్టీ కే.కే.సి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం



**అనంతపురం అర్బన్ జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్ ):** అర్బన్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ కు ఏపీ రాష్ట్ర అసంఘటిత కార్మికులు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ కార్యాలయం నుండి వెలువడిన నియామక ఉత్తర్వుల పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పొలిటికల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా సార్వత్రిక ఎన్నికల్లో ఇమామ్ చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో కే.కే.సి స్టేట్ సెక్రెటరీగా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.ఎస్ షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ పదవి రావడానికి సహకరించిన అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తనకు ప్రత్యేక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## రూ 2కోట్ల 60లక్షల రూపాయలతో బిటి రోడ్లకు భూమి పూజ చేసిన :మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి





**మంత్రాలయం జూన్ 12(రిపబ్లిక్ న్యూస్):-** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు బిజెపి ఇంచార్జ్ ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి లు అన్నారు.పెద్దకడుబూర్ మండలంలోని మేకడోన నుండి కల్లుకుంట గ్రామ%శీ% వరకు 1కోటి 35లక్షలతో మరియు కోసిగి మండలం పరోదిలోని మూగలదొడ్డి గ్రామంలో 1 కోటి 25లక్షలతో తారు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని,అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అన్నారు..వైసీపీ హయాంలో ఒక్క రోడ్డుకుడా వేసిన దాఖలాలు లేవన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దకడబూర్ మండల టీడీపీ నాయకులు నరవ రమాకాంత్ రెడ్డి ,బసలదొడ్డి ఈరన్న ,కోసిగి మండల టీడీపీ నాయకులు ముత్తురెడ్డి పల్లెపాడు రామిరెడ్డి ,జ్ఞానేష్ ,జక్కన గేని వెంకటేశులు, వక్రని వెంకటేష్ నాడిగినేని అయ్యన్న, చింతగేని నర్సిరెడ్డి అరివిలి వీరేశ్, హొలాగుండా కోసిగయ్య, కిష్టారెడ్డి, చంద్రన్ తదితరులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దాడిలో గాయపడిన మాజీ జడ్పీటీసీ ను పరామర్శించిన టీడీపీ ఇంచార్జ్ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం జూన్12(రిపబ్లిక్ న్యూస్):-**



ఇప్పటికీ వైసీపీ గుండాల లో మార్పు లేదు ఇక ఊరుకోను అన్నారు.మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మొన్న జరిగిన వైసీపీ నాయకుల మరియు తెదేపా నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమలు కూటమి ప్రభుత్వం మీద పెరుగుతున్న ఆదరణ ఓర్వలేక ప్రజలను కొంతమంది వైసిపి గుండాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తు మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి అనుచరుల మీద ఎమ్మెల్యే అనుచరులతో విరుచుకుపడ్డారు.ఆ దాడిలో గాయపడిన మాజీ జడ్పీటీసీ %=%.లక్ష్మయ్య మీద దాడి చేసి తీవ్రంగా గాయపరిచి అభివృద్ధిని గాలికి వదిలేసి,ప్రజలను మభ్యపెట్టి ఉన్న వనరులను దోచుకోవడం, ఘర్షణలు పన్ని తమ స్వార్థపూరిత జీవితం గడుపుతున్నారని తెలియజేశారు ఎన్.రాఘవేంద్ర రెడ్డి.ఈ ఘర్షణలో గాయాపడ్డ మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,లక్ష్మన్న వీరి సోదరులను పరామర్శించి వారికీ అన్ని విధాలుగా అండగా ఉంటాం అంటూ వారికీ ధైర్యం చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమం లో టీడీపీ ముఖ్య నాయకులు పల్లెపాడు రామిరెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వేరుసెనగ విత్తనకాయలు పంపిణీ





**శ్రీ సత్యసాయి, రామగిరి జూన్ 11 ( రిపబ్లిక్ న్యూస్ ) :** స్థానిక మండలంలో ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుసెనగ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరిలోని రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్యే వేరుసెనగ విత్తన పంపిణీని ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో డబ్బు వెచ్చించి రైతుల కోసం సబ్సిడీ పై వేరుసెనగ విత్తనం అందిస్తోందన్నారు. రైతులు విత్తనం తీసుకునే ముందు నాణ్యత చూసుకోవాలన్నారు. నాణ్యత లేని విత్తనం ఇస్తే వెంటనే దానిని తిరిగి వెనక్కు ఇవ్వాలన్నారు. విత్తనం వేసే వారు మాత్రమే దీనిని తీసుకోవాలని అలా కాకుండా నల్ల బజార్ కు తరలించే ప్రయత్నం చేయవద్దని కోరారు. కొందరు దళారీలు ప్రభుత్వ సబ్సిడీ విత్తనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 60 లక్షల ఈఏపీ నిధులతో 1 కిలోమీటర్ బి.టి.రోడ్డును నిర్మించారుఎన్ఎస్ గేట్ నుంచి రామగిరికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి పాపిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె అధికారులు, మండల, పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో కలసి రోడ్డును ప్రారంభించారు. 60 లక్షల ఈఏపీ నిధులతో 1 కిలోమీటర్ బి.టి.రోడ్డును నిర్మించారన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో చాలా గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతిన్నా పట్టించుకోలేదన్నారు. ఒక్కరోడ్డు కూడా కొత్తగా వేసిన పాపాన పోలేదన్నారు. కూటమి వచ్చాక రోడ్ల సమస్యను చాలా పరిష్కరించామని.. ఈ సంవత్సరం కాలంలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ హయాంలో ఆర్డిటి సేవలకు అవాంతరాలు

### ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్








**అనంతపురం, కంబదూరు జూన్ 11 ( రిపబ్లిక్ న్యూస్ ) :** కంబదూరు మండలంలోని రుద్రంపల్లి, తిమ్మాపురం గ్రామాలలో పాదయాత్రను నిర్వహించారు.కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆర్.డి.టి సంస్థకు యఫ్.సి.ఆర్.ఎ ని పునరుద్ధరించాలని"సేవ్ ఆర్.డి.టి" చేపట్టిన కార్యక్రమం పాదయాత్ర ఎనిమిది రోజులుగా సాగిందన్నారు .ఈ పాదయాత్రలో భాగంగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ,శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవ్ ఆర్.డి.టి నినాదాలతో రుద్రంపల్లి నుండి తిమ్మాపురం వరకు పాదయాత్ర సాగింది. 100 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి అయిన సందర్భంగా తిమ్మాపురం చెక్ పోస్టు వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ విన్సెంట్ ఫాథర్ జిల్లాలో కరువు పేదరిక నిర్మూలన కోసం ముఖ్యంగా కళ్యాణదుర్గం పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు, చేయూతను అందించారని తెలియజేసారు. అటువంటి ఆర్.డి.టి కి యఫ్.సి.ఆర్.ఎ ని రెన్యువల్ చేయనందువల్ల, సంస్థ ద్వారా విద్య, వైద్యం, మంచి నీటి పథకాల నిర్వహణ కష్టనవ్వుతుందనన్నారు. దీని ద్వారా జిల్లా అభివృద్ధికి ఆటంకం అని కూటమి ప్రభుత్వం జిల్లాలో ఆర్.డి.టి సంస్థ చేసిన సేవలు గుర్తుపెట్టుకుని,యఫ్.సి.ఆర్.ఎ నియమ నిబంధనలు సడలించి ఆర్.డి.టి సంస్థను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలన్నారు.ఈ పాదయాత్ర ద్వారా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ రమేష్ గౌడ్ బీసీ సెల్ రీజినల్ కోఆర్డినేటర్, సామలూరు రాజగోపాల్, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమామహేశ్వర నాయుడు,తిప్పే స్వామి నియోజక వర్గ జెడ్.పి.టి.సి. లు, యం.పి.పి.లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళంలో ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పీ అనుబంధ సంఘాల మండల స్థాయి సమీక్ష సమావేశం




**మంత్రాలయం జూన్12(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు కౌతాళం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గుడికంబల ఆనంద్ %ు ఎమ్మార్పీఎస్ కౌతాళం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కౌతళం మండలం సమీక్ష సమావేశనికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ బండారి హనుమంతు మాదిగ, ,ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు %ు% కో ఇంచార్జ్ దుర్గప్ప మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు %ు%కో ఇంచార్జ్ ముగితి ప్రతాప్ కుమార్ మాదిగ గారికి కౌతాళం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలతో సన్మానించారు అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహాజననేత మన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారు దళితులలో వెనకబడిన కులాల హక్కులు కోసం వృద్ధులు, వితంతువులు,వికలాంగుల పెన్షన్ల కోసం,ఆరోగ్యశ్రీ పథకం అన్ని వర్గాల సంక్షేమం కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలు,సాధించిన విజయాల గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చిందని తెలియజేసి కౌతాళం మండలంలో ఎమ్మార్పీఎస్ ను గ్రామస్థాయి నుండి పునర్నిర్మాణం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సీనియర్ నాయకుల సూచన సహాయ సహకారాలతో మండలంలోని అన్ని గ్రామాల నూతన కమిటీలను నియమించుకుని జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కౌతాళం మండలంలోని ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ జరపుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజబాబు గారు, మండల ఉపాధ్యక్షులు ఎరిగేరి వీరేష్,కౌతాళం గాబ్రియల్, రాంబాబు,కుంటనల్ ప్రసాద్,ఉసెని,క—మవరం తిమోతి,లింగాలదిన్నె నాగరాజు,వల్లూరు అనుమేష్,సునీల్,మరెన్న, ఈరన్న, గుడికంబాల విజయ్,బాపురం అనుమయ్య, జలాలి, పదులకుంట ప్రకాష్,హల్వి సురేష్, తయాన్న,రౌడూర్ కిష్టప్ప,ముకేశ్, ఏరిగేరి మార్క్,బాధినేహాల్ రాజు,మరళి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత విభేదాలతో కాంగ్రెస్ కార్యకర్తలు ఘర్షణ







**అనంతపురం ,జూన్ 11( రిపబ్లిక్ న్యూస్ ) :** ప్రస్తుత రాజకీయ పరిణామాల మధ్య

జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభాగాలతో బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఘర్షణ చోటు చేసుకుంది.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన బుధవారం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం. నిర్వహించారు. అందులో భాగంగా అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి రాకతో సమావేశం డి సి సి, డిసిసి ఇన్చార్జిలు మండల కమిటీల మధ్య కార్యకర్తల సమావేశం. రసా బాసగా సాగింది. రెండు వర్గాల మధ్య వాగ్వాదం తోపులాట రగడ చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపు చేశారు.

మండల స్థాయి డివిజన్ల స్థాయి కొత్తవారు పదవులు ఆశించగా భరోసా కల్పిస్తామని సమన్వయపరుస్తూ ముందుకెళ్లాలని ప్రతి ఒక్కరి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నాయకులలో భరోసా కల్పించడంలో కొంతమంది నాయకత్వలోపం కనిపించడంతో బట్టబయలైంది. ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ సమన్వయ లోపం దెబ్బతింటుందని ఆమె తెలిపారు. జిల్లాలో రెండు గ్రూపులుగా కార్యక్రమాలు చేసినట్లు షర్మిలమ్మ తెలిపారు. ఏ కమిటీలు వేసుకున్న డిసిసి అప్రూవల్ ఉండాలన్నారు. న్యూట్రల్ గ్రూపులు ముందుకొచ్చి పని చేయాలనీ అందరినీ సమన్వయం చేసి పార్టీని ముందుకు నడిపించాలన్నారు.

సంవత్సరాలు తరబడి కాంగ్రెస్ పార్టీ కి పని చేసినా కూడా నిజమైన కార్యకర్తలను అధిష్టానం గుర్తించలేదని జిల్లాలోని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గందరగోళంగా విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

### ప్రత్యేక హోదా హామీతో వైసిపి అధికారంలోకి వచ్చింది

వైసీపీకి చెందిన రోజా చంద్రబాబుకు షర్మిల మద్దతు ఇస్తున్నట్టుగా మాట్లాడటం జరిగిందన్నారు. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాల్సిన అవసరం నాకు లేదు రాదు అన్నారు. ప్రజాస్వామ్య సిద్ధాంతాలను వ్యతిరేకించే పార్టీ బిజెపి పార్టీ అన్నారు. తన తండ్రి రాజశేఖరరెడ్డి వ్యతిరేకించిన బిజెపి పార్టీకి జగన్మోహన్ రెడ్డి మద్దతు ఇవ్వడమే కాదు మోడీకి దత్తపుత్రుడు అన్నారు. మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తామని హామీ చెప్పి వైసిపి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రతి విషయంలోనూ ఆదానీలకు అంబానీలకు కొమ్ము కాసిందేది జగన్మోహన్ రెడ్డి అన్నారు. నా మీద వైసీపీ ఎంత విష ప్రచారం చేశారు అంటే రాజశేఖర్ రెడ్డి కి నేను పుట్టలేదని అక్రమసంతానమని నీకు ఇతరులతో సంబంధం ఉందని కనీసం ఒక మహిళగా నన్ను చూడలేదని షర్మిల అన్నారు.రక్త సంబంధం అక్కచెల్లెళ్ల గురించి మీకేం తెలుసు రోజా రక్తసంబంధం అంటే అన్న కష్టాల్లో ఉన్నప్పుడు అడిగి అడగగా పాదయాత్రకు బయలుదేరడం నా బిడ్డలను నా భర్తను కాదనుకుని ఏ ప్రతిఫలం ఆశించకుండా దాదాపు మూడు వేల కిలోమీటర్లుకు పైగా పాదయాత్ర చేశానన్నారు. ఈ కార్యక్రమంలో సాకే శంకర్ స్టేట్ జనరల్ సెక్రటరీ, ఎం ఎం డి ఇమామ్ రాష్ట్ర కార్యదర్శి, ఫిరోజ్ ఖాన్ జిల్లా జనరల్ సెక్రటరీ,బి రామాంజనేయులు జిల్లా సెక్రెటరీ, వడ్డే సీన ,ప్రసాద్ రెడ్డి ,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిపురం, కనమలదొడ్డి నకిలీ వైద్యుడు థామస్ క్లినిక్ ప్రాణాలతో చలగాటాలు




**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 11** శాంతిపురం మండలం,కనుమల దొడ్డి గ్రామంలో యుండు క్రిష్ణగిరి పలమనేరు,రహదారి పక్కన ఉన్న థామస్ క్లినిక్ చట్టాలు వ్యతిరేకంగా ఆర్.ఎం.పి క్లినిక్ లు నడుపుతున్నారు పేదవాడి ప్రాణాలతో చెలగాటమాడుతున్న పేదవాడు వైద్యం కోసం వెళ్లితే మనకు మెరుగైన వైద్యం చేయాలి లేదంటే మెరుగైన వైద్యులను సంప్రదించండి అని చెప్పాలి అలా చెప్పలేని పక్షాన మనం చికిత్స చేసుకొని ఇంటికి వెళ్లిన రెండు గంటలకి మరణ వార్త వినిపించిందని,కె ఎస్ ఎం వేలు భార్య, శివగామి తెలియజేశారు బాధితురాలు కావున ఇలాంటి ప్రాణాలు చెలగాటమాడిన ఆర్ఎంపీ వైద్యులు థామస్ మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు కుప్పం నియోజకవర్గంలో ఉన్న ఇటువంటి ఆర్ఎంపి క్లినిక్లను,వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాల ఒక గ్రామానికి ఐదు క్లినిక్లు కొత్తగా పుట్టు గొడుగు లాగా పుట్టుకొస్తున్నాయి మరియు ఆరోగ్య వైద్య శాఖ సంబంధించిన అధికారులు ఈ క్లినిక్ల పైన దాడులు నిర్మించాలి ఇలాంటి వారి మీద ఉన్నతాధికారులు స్పందించి బాధ్యతలకు న్యాయం చేయాలని చేతులెత్తి నమస్కరించుకుంటున్నా ,,బాధితురాలు,,శివగామి

# మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవోగా బాధ్యతలు స్వీకరించిన నిర్మలాదేవి...

**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్)జూన్ 11 :-**
మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ డివిజనల్ పరిపాలన అధికారిగా బుధవారం కె.నిర్మలా దేవి బాధ్యతలు స్వీకరించారు. రామసముద్రం మండలంలో తహసీల్దార్ గా పని చేస్తున్న నిర్మలా దేవిని సాధారణ బదిలీలలో భాగంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో గా బాధ్యతలు స్వీకరించారు. ఏవో గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ను ఏవో నిర్మలా దేవి కలిసి పుష్పగుచ్ఛం ను అంద జేశారు.నాకు ఇలాంటి బాధ్యతలు కల్పించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ప్రజలందరికి న్యాయం చేస్తానని తన వంతు కృషి చేస్తానని తెలిపారు.




# 23న ఒలంపిక్ డే రన్

## ఒలింపిక్ రన్ పోస్టర్ ఆవిష్కరణ




**కర్నూలు ప్రతినిధి జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన జరిగే ఒలంపిక్ డే రన్ ను విజయవంతం చేయాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమణి అన్నారు. బుధవారం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు ఒలంపిక్ డే రన్ ఉత్సవాల పోస్టర్ లను శమంతకమణి జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శమంతకమణి మాట్లాడుతూ , ఒలింపిక్ డే రన్ సందర్భంగా ఈనెల 18 నుంచి 22 వ తేదీ వరకు జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల పోటీలను నిర్వహిస్తున్నామని విద్యార్థులు పెద్ద సంఖ్యలలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.అనంతరం రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ క్రీడాకారుల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తామన్నారు.క్రీడా పోటీల నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్, అవినాష్ శెట్టి, ఉషా శ్రీనివాసులు,కరాటే అరిఫ్,శివ తదితరులు పాల్గొన్నారు. ఒలింపిక్ డే సందర్భంగా నిర్వహించే క్రీడలకు కన్వీనర్ రుద్రారెడ్డి, సునీల్ కుమార్, లు పర్యవేక్షణలో నిర్వహిస్తారని ఒలింపిక్ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు,

# విస్తారంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలి

## బసంపల్లిలో 40లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం

### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత




**అనంతపురం, రాప్తాడు జూన్ 11 ( రిపబ్లిక్ న్యూస్ ) :**నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామంలో ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. రైతు చెంద్రాయుడు పొలంలో రైతులు, అధికారులతో కలిసి ఏరువాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికీ ఏరువాక శుభాకాంక్షలు తెలపారు. ఎర్రటి బంగారం లాంటి నేలల్లో రైతుల మధ్య ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురిసి, రైతన్నల భూముల్లో సిరుల పంట పండాలనిసునీత ఆకాంక్షించారు. ప్రభుత్వం వేరుసెనగ, కంది వంటి విత్తనాన్ని సబ్సిడీపై అందిస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు బసంపల్లి గ్రామంలో 40లక్షల ఎన్ఆర్టీజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. అనంతరం 35వేలతో నిర్మించిన పశు వులు, గొర్రెలు, మేకల దాహార్తి తీర్చడానికి మంచినీటి తొట్టెను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్టు చెప్పారు గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించానన్నారు.ఏడాది కాలంలోనే ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లలో చేయని పనులను ఈ ఏడాది కాలంలోనే చేసి చూపిస్తున్నామన్నారు. రానున్న నాలుగేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, ఇచ్చిన మాటపై నిలబడే కుటుంబం పరిటాల కుటుంబమని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిష్టప్ప నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.

# గ్రామాల అభివృద్ధికి కీలక అడుగు వేసింది చంద్రబాబు ప్రభుత్వం.

## ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జూన్ 11(రిపబ్లిక్ న్యూస్)**
పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల పట్టణం మోడల్ కాలనీ నందు 80 లక్షల రూపాయల సీసీ రోడ్లు మరియు పెండ్యాల గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 18,50,000 రూపాయల కెమిస్ట్రీ ల్యాబ్ ను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. ఇదే నినాదంతో ముందుకు వెళ్తోంది. ఏపీలో కూటమి సర్కార్ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి. పల్లెల్లో అసలైన పండుగ వాతావరణం తీసుతొచ్చే ప్రయత్నం చేస్తోందనీ తెలియజేశారు. అభివృద్ధి పనులు చేపట్టి. పల్లెలకు పూర్వవైభవం తీసుకురావాలనే ఆలోచనలో కూటమి సర్కార్ పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) కూటమి నేతలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధమనంది దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్న మంత్రి ఫరూక్..







**నంద్యాల.. జూన్ 11(రిపబ్లిక్ న్యూస్)**
ప్రధమనంది దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్న మంత్రి ఫరూక్. దేవస్థానం ఆవరణలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన మంత్రి.... నంద్యాల పట్టణంలోని ప్రధమ నంది దేవస్థానం నవనందులలో మొదటిదని ఈ దేవస్థానానికి సుమారు 10 ఎకరాలకు పైగా స్థలం ఉందని గతంలో భక్తులు దేవస్థానానికి వచ్చేందుకు శ్యామ కాలువ పై బ్రిడ్జి లేకపోవడం సరైన రహదారి లేకపోవడంతో భక్తులు నామమాత్రంగా వచ్చేవారని..పలువురు దాతల సహకారంతో ప్రభుత్వ అధికారుల సహాయంతో అభివృద్ధి పనులు జరుగుతూ వచ్చాయని భవిష్యత్తులో ఈ దేవస్థానం నందు ఒక ట్యాంక్ మరియు ఉత్తరం తూర్పు వైపున మాడవీధులు అలాగే దేవస్థానం కి సంబంధించిన స్థలాన్ని కొలత వేయించి ప్రహరీ కూడా నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకార అందించి దేవస్థాన అభివృద్ధికి పాటుపడతానని ఆలయాల అభివృద్ధి జరగవలసి ఉందని త్వరలోనే పట్టణంలోని మిగతా దేవస్థానాల కు ట్రస్ట్ బోర్డు కమిటీలు నియమిస్తామని తెలిపారు.. దేవస్థానంలో కళ్యాణ మండపం రాజకీయ నాయకుని పేరుపై ఉండటం సబబు కాదని దేవస్థానానికి కళ్యాణ మండపం నుండి ఎలాంటి ఆదాయం లేదని దేవస్థానం అధికారులు కళ్యాణ మండపాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆలయ అధికారి రామానుజనికి సూచించడం జరిగింది. ఈవో రామానుజన్ కళ్యాణ మండపం నిర్వాహకులకు నోటీసు ఇవ్వడం జరిగిందని 2010 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కళ్యాణ మండపం నిర్వహకుల నుండిదేవస్థానానికి ఆదాయం లేదని ఇటీవల కోర్టు 2010 నుండి 2025 వరకు దేవస్థానానికి తగిన మొత్తంలో చెల్లించి ఇకనుండి బహిరంగ వేలం ద్వారా దేవస్థానానికి రుసుము చెల్లించాలని ఆర్డర్ ఇచ్చినట్టుగా ఈవో రామానుజన్ మంత్రికి తెలిపి త్వరలోనే స్వాధీనం చేసుకుంటామనితెలిపారు.. దేవస్థానానికి విచ్చేసిన మంత్రి ఫరూక్ కు ఆలయ అధికారులు పూర్ణ కుంభ ము తో స్వాగతం పలికారు. అనంతరం ప్రధమనందీశ్వరునికి మంత్రి మరియు ఫిరోజ్ ఇతర అతిథులు అభిషేకం నిర్వహించి పూజలు చేయడం జరిగింది అనంతరం వేద పండితులు అతిథులను సన్మానం చేసి ఆశీర్వచనం అందజేశారు.. అనంతరం దేవస్థానంఆవరణంలో కొత్తగా నిర్మిస్తున్న వంటశాలకు శంకుస్థాపన పూజా కార్యక్రమం అలాగే నూతన బోర్వెల్ మరియు అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణానికి పూజా కార్యక్రమాలు మంత్రి ఫరూక్ నిర్వహించారు.. ఆలయ అధికారి రామానుజన్ మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చలం బాబు మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో ఎద్దుల బండలాగుడు పోటీలు లేకుంటే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనకపోవడం రథోత్సవము రోజు భక్తుల కోసం చుట్టుపక్క గ్రామాలలో దండోరా వేయించేవారని అప్పుడు మంత్రిగా ఉన్న ఫరూక్ చొరవ తీసుకొని ఎద్దుల ఎలాంటి రక్త గాయాలు కాకుండా పోటీలు నిర్వహించేలాగున చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి హామీ ఇచ్చి పోటీలు యధావిధిగా కొనసాగడం తో రాష్ట్రస్థాయిలోనే మహానంది ఎద్దుల పండుగ పోటీలు పేరు గడించాయి. అదేవిధంగా ప్రధమ నంది దేవస్థానంలో కూడా కార్తీక మాసం చివరి రోజు అమావాస్య రోజున దాతల సహకారంతో ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆలయంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎండి ఫారూఖ్ మరియు తెలుగు యువత నాయకులు ఫిరోజ్ కౌన్సిలర్లు శ్యాంసుందర్ లాల్ శ్రీదేవి అలాగే కమిషనర్ నిరంజన్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ దాస్ దేవస్థానం మాజీ చైర్మన్ ప్రసాద్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు రామశివారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి రజనీకాంత్ రెడ్డి కృష్ణారెడ్డి వరప్రసాద్ నరసింహులు సుధాకర్ రమణ యుగంధర్ రెడ్డి రామకృష్ణారెడ్డి ఈశ్వర్ రెడ్డి శివారెడ్డి ఆచారి తదితరులు పాల్గొన్నారు..తెలుగుదేశం పార్టీ 32వ వార్డు ఇంచార్జ్ బుడంకాయల శేఖర్ రెడ్డి గది నిర్మాణం కోసం ముందుకు రావడం జరిగింది అలాగే శేశిరెడ్డి అనే మరో దాత మరో గది నిర్మాణానికి ముందుకు రావడం జరిగింది రాజగోపాల్ రెడ్డి అనే దాత ఇంకొక గది నిర్మాణానికి ముందుకు రావడం దాతల సహాయ సహకారాలతోనే ప్రధమనంది దేవస్థానంలో అభివృద్ధి పనులు నిర్విరామంగా జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్నటువంటి. అభివృద్ధి చూసి దాతలు ప్రోత్సహిస్తున్నారు.

# నంద్యాల జిల్లాలో 7 రహదారి నిర్మాణలకు రూ.10.89 కోట్లు కేటాయింపు..

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

## సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ సిసి రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు




**నంద్యాల, జూన్ 11(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం స్థానిక సంజీవ్ గేటు వద్ద సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు వివిధ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డిఈ శ్రీధర్ రెడ్డి, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన వివిధ రహదారి పనులు, ఇతర నిర్మాణ పనులకు అనుమతులు రావడం జరిగిందన్నారు. జిల్లాలో రహదారి పనులు, తదితర మొత్తం 7 పనులకు గాను రూ. 10.89 కోట్లు కేటాయించారని, అదే విధంగా సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు నిర్మించనున్న సిమెంటు రోడ్లు నిర్మాణాలు చేయడానికి గాను రూ.4.5 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున రహదారి, తదితర నిర్మాణ పనులకు అనుమతులు వచ్చేందుకు కృషి చేసిన రహదారి, భవనాల మౌలిక సదుపాయాల మంత్రి జనార్ధన్ రెడ్డికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తైన సందర్భంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన 968 పనులకు గాను 102.62 కోట్లతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 198 పనులకు రూ.206.14 కోట్లకు సంబంధించిన శంకుస్థాపన చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాలు పంచుకోవాలన్నారు.
అంతకుముందు వివిధ పథకాల క్రింద కేటాయించిన రహదారి పనులకు సంబంధించిన శిలఫలఖాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ఆవిష్కరించారు.

# కృష్ణారావు పేట నుండి తుమ్మలూరు గ్రామం వరకు వేసే

## తారురోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య.

**పాములపాడు జూన్ 11 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, కృష్ణారావు పేట గ్రామం నుండి తుమ్మలూరు గ్రామం వరకు వేసే తారురోడ్డు నిర్మాణానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామంలోకి 34.5 లక్షల నాబార్డ్ నిధులతో తారురోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి లకు శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.ప్రసాద్ రావు, ఎంపీటీసీ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్- ఏపిఓ బి.అలివేలు మంగమ్మ, పంచాయతీరాజ్ శాఖ ఏఈ- బి.వి. ఎన్.రాఘవేంద్ర ప్రసాద్, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, గండగారి.వెంకటేశ్వరరెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, ఎర్ర గూడూరు హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, నాగార్జున రెడ్డి, పాములపాడు గోవిందు, బానకచర్ల బండ్లమూరి.చంద్రశేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, పోలీస్ సిబ్బంది,మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# యాదవుల అప్తబందవుడు పెద్దన్న అడ్లూరి

**-మంత్రి గా ప్రమాణ స్వీకారం అనంతరం గొర్రెలు మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే బాధితుల పరామర్శ**

**-రాష్ట్ర చరిత్ర లో తొలి మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**
**ధర్మారం జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ధర్మపురి నియోజక వర్గం ఎమ్మెల్యే మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన నియోజక వర్గం లో ఏ చిన్న సమస్యలు వున్న వెంటనే అక్కడికి చేరుకొని సమస్యలు పరిష్కారించే వారు ఇటీవల మంత్రి బాధ్యతలు తీసుకున్న. సంతోషం లో వున్న పలువురు అధికారులు కార్యకర్తలు సన్మాన సమావేశలు పెట్టిన వాటన్నిటిని సున్నితంగా తిరస్కరించి తన నియోజక వర్గం లోని ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామంలో 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో మృతి చెంద గా జగిత్యాల జిల్లా లో పలు ప్రభుత్వ కార్యకలాపాలలో కార్యకర్త ల సంబరాలలో వున్న రాష్ట్ర చరిత్రలో తొలి సారి గా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్ని వదులు కొని వెంటనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను తీసుక్కొని గొర్రెల కాపరుల కుటుంబాన్ని పరామర్శించి వారికి వెంటనే నష్ట పరిహారం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కోరారు మండలంలోని యాదవులు నాకు కుటుంబ సభ్యులు అని కల్లా కపటం లేని నితి కి నిజాయితీ మారు పేరు అని ఇచ్చిన మాట తప్పని నైజం యాదవులు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల కుటుంబ సభ్యులు రెవెన్యూ విద్యుత్ పశు సంవర్ధక అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాతల పండుగ ఏరువాక పౌర్ణమి

**యు. రమేష్ కుమార్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**





**వికారాబాద్ జిల్లా జూన్11 (రిపబ్లిక్ న్యూస్)**
మనిషి ఆకలి తీర్చేందుకు పంటలు పండించే అన్నదాత రైతన్నకు నిజమైన పండుగ ఏరువాక పౌర్ణమి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ అన్నారు. బుధవారం ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం మాల్ రేడ్డిపల్లి లో రైతులతో కలిసి ఏరువాక సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఆకలి తీర్చే రైతన్న పంటలు పండించేందుకు ముహూర్తంగా ఎంచుకున్న ఈ ఏరువాక పౌర్ణమి అన్నదాతకు నిజమైన పండుగ అని అన్నారు. జిల్లాలోని రైతులందరికీ ఏరువాక శుభాకాంక్షలు తెలియజేశారు.

## హజ్రత్ నౌషా బాలేసాబ్ దర్గా ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం

**యాలాల 11 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**



యాలాల మండల కేంద్రం లోని హజ్రత్ నౌషా బాలేసాబ్ దర్గా ఉత్సవాలు బుధవారం నుండి శుక్రవారం వరకు రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం సందల్ మరియు శుక్రవారం దీపాలు ఉంటాయని చుట్టుపక్కల గ్రామస్తులు, మరియు మండల కేంద్రం లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులైన గంతల్ మైనుద్దీన్, అక్బర్ బాబా, అక్రమ్, అహ్మద్, జలీల్, గఫార్, మాలానా, రజాక్ తదితరులు తెలిపారు.

**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మద్దతుగా**

# నారాయణఖేడ్ బిఆర్ఎస్ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నారాయణ ఖేడ్ జూన్ 11 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి ఆదేశానుసారం BRK భవన్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని కాలేశ్వరం కమిషన్ విచారించి క్రమంలో వారికి మద్దతుగా నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి టిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు.బి ఆర్ కే భవన్ వద్ద , నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు మరియు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు కేసీఆర్ గారికి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,పండరి, కేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచులు రవీందర్, రవి, రాజు నాయక్,రాజు, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ భూపాల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు వెంకట్ రెడ్డి, చింటూ నరేష్ తదితరులు ఉన్నారు.

# మూలపేటలో కార్డెన్ అండ్ సెర్చ్





**కాకినాడ ప్రతినిధి జూన్ 11, (రిపబ్లిక్ న్యూస్).** ఈరోజు అనగా తెల్లవారు జామున ఉప్పాడ కొత్తపల్లి మండలం, మూలపేటలో కాకినాడ ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశానుసారం మూలపేట ఏరియాలో సీఐ పిఠాపురం వారి సర్కిల్ ఎస్ఐలు మరియు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి సదరు ఏరియాలో అనుమానితులను తనిఖీ చేసి మరియు వారి వద్ద నుండి సరైన పత్రాలు లేని సుమారు 48 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలను సీజ్ చేసినారు అదేవిధంగా 20 లీటర్ల నాటు సారా సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. కార్డునన్ సెర్చ్ అనంతరం సిఐ పిఠాపురం అక్కడే ప్రజలతో మాట్లాడి ఎవరైనా కొత్త వ్యక్తులు/అనుమానితులు కనిపించిన, ఏదైనా అసాంఘిక చర్యలు జరిగిన వెనువెంటనే ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా అక్కడ నివాసం ఉండే ఇంటి యజమానులు, కొత్త వ్యక్తులకు ఎవరికైనా ఇల్లు అద్దెకిచ్చేటప్పుడు వారి యొక్క వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించినారు.

# కాంగ్రెస్, బీజేపీల కుట్రలు బట్టబయలైతయ్

**తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్,కు తాండూరు బిఆర్ఎస్ నాయకుల సంఘీభావం**

**వికారాబాద్ జిల్లా జూన్11 (రిపబ్లిక్ న్యూస్),**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ నేతలు చేసిన అన్ని కుట్రలు కాళేశ్వరం కమిషన్ ముందు బయట పడతాయని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. కాలేశ్వరం కమీషన్ ఎదుటకు విచారణ నిమిత్తం బుదవారం మాజీ సీఎం కేసీఆర్ వెళ్ళేందుకు బయలుదేరారు, ఆయనకు సంఘీభావం తెలిపేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరు నియోజకవర్గ %ఱఆ% ఆర్ ఎస్ పార్టీ నాయకులతో వెళ్ళి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిక్కసిగా



నిజాయితీగా ఉన్నారని అన్నారు . కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజలకు మేలు చేశారని అన్నారు. బీజేపీ , కాంగ్రెస్ నాయకులు
కుట్రలు చేసి అబద్దాలను ప్రజల ముందుకు తీసుకొని వెళ్ళారని అన్నారు.వారి కుట్రలు కాళేశ్వరం కమిషన్



ముందు బయటి వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తాండూరు పట్టణ అధ్యక్షులు అప్పు(నయూం), సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, విజయ్ కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు

# జాతీయ రహదారి ప్రక్కన డివైడర్ నిర్మాణం ప్రమాదకరం

**-కుప్పం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల గోపి**



**కుప్పం( రిపబ్లిక్ న్యూస్) జూన్ 11**
కుప్పం నియోజకవర్గ పరిధిలోని గుడిపల్లి మండలం నేషనల్ హైవే పి ఈ ఎస్ మెడికల్ కళాశాల దగ్గర కళాశాల యాజమాన్యం జాతీయ రహదారిని ఆనుకొని డివైడర్లను ఏర్పాటు చేయడం కోసం నిర్మాణం జరుగుతున్నది. క్రిష్ణగిరి పలమనేరు జాతీయ రహదారి నందు అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం పీఎస్ మెడికల్ కళాశాల, ఈ ప్రాంతం నందు డివైడర్లను ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు పక్కకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది రోడ్డు మీదనే లారీలు, టెంపోలు, కార్లు ఆపడం వల్ల ప్రజలకు అసౌకర్యం గా ఉంటుందని కుప్పం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల గోపి తెలిపారు.బుధవారం నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కుప్పం మండలఅధ్యక్షులు మునస్వామి, శాంతిపురం మండల అధ్యక్షులుసి నంజప్ప, గుడిపల్లి మండల అధ్యక్షులు కృష్ణప్ప, రామ కుప్పం మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మున్సిపల్ కుప్పం టౌనపార్టీ అధ్యక్షుడు నిజాముద్దీన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు లతో కలసి ఈ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే ఈ డివైడర్లను తొలగించాలని అక్కడ ముందు ఉన్నటువంటి పూర్వపు స్థితిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పిఎస్ యాజమాన్యం జోక్యం చేసుకొని దీని తొలగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారు దీనిమీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా తొలగించని పక్షంలో ఈ విషయంపై ఆందోళన





కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవులు గోపి హెచ్చరించారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**తల్లిదండ్రుల పేరుమీద మొక్కను నాటి సంరక్షించండి బిజెపి నాయకులు**

**తాండూరు 11 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణ లో భాగంగా బిజెపి పార్టీ పిలుపు మేరకు మాకే నామ్ పే ఎక్ పెడ్
అనే కార్యక్రమం లో భాగంగా బుధవారం బిజెపి తాండూర్ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని మల్ రెడ్డి పల్లి చెరువు గట్టుపై మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, లు బిజెపి నాయకులు కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ భాగంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని



సంరక్షించాలని అన్నారు. ఇంత కోసం బిజెపి పార్టీ మాకే నామ్ పే ఎక్ పెడ్ అని తల్లిదండ్రుల మీద ఒక మొక్కను నాటాలని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా మొక్కలు నాటడం జరుగుతుందని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు కూడా తమ తల్లిదండ్రుల



పేరు మీద ఒక్క మొక్కను నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిత్రీ ప్రకాష్, ప్రహ్లాద రావు కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, రామ్ చందర్ మరియు సాయిలు రామ్ సాగర్ తదితరులు ఉన్నారు

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

**చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు కృషి -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత**

**శ్రీ సత్యసాయి, పెనుకొండ జూన్ 11 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు రాష్ట్ర బీసీ, సంక్షేమ, దేవేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించేలా 25 రకాల చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంతో పాటు రాష్ట్రంలో యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్) సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటు ఉపాధి అవకాశాలపై యువతకు అవగాహన సదస్సును బుధవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత, మార్కెట్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలపై శిక్షణ అందజేస్తూ, పల్లెల్లో చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పాలని నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా 25 రకాల పరిశ్రమలను ఏర్పాటు చేయడంపై



యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు సబ్సిడీ రుణాలు అందజేయనుందన్నారు. వారు చేసే ఉత్పత్తులకు కూడా ప్రభుత్వమే మార్కెట్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్), సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటు ఉపాధి అవకాశాల 2/4 అవగాహనతో పాటు శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై యువతలో ఉన్న అపోహాలను ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తొలగిస్తామన్నారు. రుణ సదుపాయల సబ్సిడీల పై వివరించారు.నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో అవగాహన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఏపీలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తున్నారన్నారు. ఎన్నో దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలొస్తున్నాయన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో పెనుకొండ నియోజక వర్గానికి ప్రథమ స్థానం నిలిపేలా కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.ఆయా ప్రాంతాల అవసరాలు, స్థానికంగా లభ్యమయ్యే రా మెటీరియల్ కు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుపై ఉత్సాహవంతులైన యువతకు అవగాహన కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా మహిళలకు ఎంతో మేలు కలుగు తుందన్నారు. ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటు ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. వ్యక్తిగతంగా, సామూహికంగా చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో మహిళలకు అండగా ఉంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

## నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా -ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్






**నంద్యాల క్రైం, శ్రీశైలంజూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :** సిఐ ప్రసాదరావు, సిబ్బంది, కర్నూల్ లీగల్ ఎస్ఐ సృజన్ కుమార్ ఆధ్వర్యం లో నంద్యాల జిల్లా శ్రీశైలం గ్రామం మరియు మండలంలో డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం దేవస్థానం ఈ . ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజలు యువకులు, ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.సమావేశంలో
సిఐ ప్రసాదరావు మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య నేడు కేవలం ఒక ప్రాంతానికో, రాష్ట్రానికి పరిమితం అయిన సమస్య కాదు. ప్రపంచంలో ఏ చిన్న ప్రాంతంలో నైనా ఉన్న సమస్యల్లో అతి ప్రధానమైంది. ఈ డ్రగ్స్ వ్యసనాల బారినపడుతున్న వారు తమ అమూల్యమైన ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాలను,మొత్తం సమాజాన్ని సమస్యల లోకి నెట్టేస్తున్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా నేటి యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలి. రాష్ట్రంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు లీగల్ సెల్ స్థాపించబడింది. ఈగల్'( ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ ) మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ ప్రత్యేక వ్యవస్థ పై ప్రజలకు, యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఈ టాస్క్ ఫోర్స్ విభాగం ఉంటుందన్నారు. గంజాయి విస్తరించడంలో కీలక పాత్ర పోషించే పెడ్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు, వినియోగించే వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి నియంత్రించడమే లక్ష్యంగా ఉంటుందన్నారు. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా, సాగు, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని ప్రజలకు సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఎవరైనా రవాణా చేసిన అమ్మిన,వారు ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం శిక్షించబడతారు అన్నారు.

# యజ్ఞంలా రాష్ట్ర అభివృద్ధి :ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## బండి ఆత్మకూరులో సీసీ రోడ్డు, బీటీ రోడ్డు ప్రారంభం

**బండి ఆత్మకూరు ,జూన్ 11, (రిపబ్లిక్ న్యూస్):-** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఒక యజ్ఞంల జరుగుతున్నాయని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇటీవల బండి ఆత్మకూరులో రూ 25 లక్షల నిధులతో సీసీ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అలాగే బండి ఆత్మకూరు నుంచి వయా ఎర్రగుంట్ల మీదుగా కొరటమద్ది వరకు రూ 3.70 కోట్ల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు పనులు పూర్తి కావడంతో ఆయన బుధవారం సీసీ రోడ్డు, బీటీ రోడ్డులను ప్రారంభించారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి బండి ఆత్మకూరులోని ప్రధాన వీధిలో సీసీ రోడ్డు ఇరుకుగా ఉండడంతో స్థానిక నాయకుల సూచన మేరకు ఎమ్మెల్యే సీసీ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇందుకోసం రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించి సీసీ రోడ్డు ఏర్పాటు చేయడంతో ఎలా ఉందని ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆక్రమణలో ఇల్లు కోల్పోయిన వారితో మాట్లాడి ఎమ్మెల్యే అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఎర్రగుంట్ల మీదుగా కొరటమద్ది వెళ్లే బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి డాక్టర్లతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సరిపడా వసతి సదుపాయాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతి సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కేసి కెనాల్ ప్రాజెక్టు అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి,టిడిపి మండల ఇంచార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి,మండల నాయకులు నందిపాటి నరసింహ రెడ్డి,బైరెడ్డి సుబ్బారెడ్డి, బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, మనోహర్ చౌదరి, బైరెడ్డి మధు సుధన్ రెడ్డి,దూదేకుల సిద్దయ్య, అల్లే ఈశ్వర్ రెడ్డి,అన్నెం శంఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సిరిమాను సంధ్య, జాకీర్ ఖాన్ కాంట్రాక్టర్ మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



మహిళలతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుడ్డా

# మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయండి..

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జూన్ 11(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని పటిష్టంగా అమలు పరుస్తూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ నెంబర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తికి పటిష్ట చర్యలు తీసుకుంటూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పథకం ఫలితంగా చేపపిల్లల ఉత్పత్తిని స్థానికంగా పెంచటం ద్వారా రైతులు, మత్స్యకారులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని తద్వారా గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితి మెరుగుపడి సర్వాంగ్ర ప్రగతికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద నమోదైన 224 మంది లబ్ధిదారులలో ఇప్పటివరకు 129 యూనిట్లు భౌతికంగా స్థాపించబడ్డాయి. మిగిలిన 95 యూనిట్లను కూడా త్వరితగతిన అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం సూచించిన మేరకు రాష్ట్రంలోని చేపల ఉత్పత్తిని 15% నుండి 30% వరకు పెంచే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా, చేపపిల్లల కొరతను దృష్టిలో ఉంచుకొని నంద్యాల ప్రభుత్వ మత్స్య క్షేత్రాన్ని %=×ణఖీ% పథకం క్రింద అభివృద్ధి చేయాలని, అలాగే 7.5 ఎకరాల తంగడంచ మత్స్య క్షేత్రాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా, వెలుగోడు రిజర్వాయర్ ప్రాంతంలో 15 ఎకరాలలో నూతనంగా చేపపిల్లల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలో చేపపిల్లల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో క్యాప్టివ్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేసి, మత్స్య సంఘాలు మరియు లాభసాటి సమూహాల ద్వారా స్వయం పెంపకం ద్వారా లబ్ధిదారులు స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య సంపద అధికారి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులు మెరుగైన దిగుబడిపై దృష్టి సారించాలి..

## రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్






**నంద్యాల..జూన్ 11(రిపబ్లిక్ న్యూస్)**
రైతులు మెరుగైన దిగుబడిని సాధించడానికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆదాయాన్ని తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణంలోని వ్యవసాయ పరశోధన కేంద్ర ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ మెరుగైన దిగుబడి సాధిస్తూ పెట్టుబడిని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నీటి సదుపాయం, సారవంతమైన భూమి సంవృద్ధిగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని, భూమి సారవంతంగా ఉంటేనే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగి రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తుందన్నారు. రైతులకు అవసరమైన తోడ్పాటు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేస్తూ ఉండాలన్నారు. చిరుధాన్య పంటలైన కొర్రలు, రాగులు, సోయాబీన్ తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై కూడా పెద్ద ఎత్తున దృష్టి సారించాలని జిల్లాలో పురుగుల మందులు, నీటిని అవసరానికి మించి వినియోగిస్తున్నారని వాటిని తగ్గించే దిశగా అవగాహన కల్పించాలన్నారు. రైతు కుటుంబాలు కూడా ఆనందంగా, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆళ్లగడ్డ లో చైల్డ్ లేబర్ గురించి తనిఖీలు






**నంద్యాల క్రైం,జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణ ఆ ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ ఎస్డిపిఓ సూచనల మేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శక్తి టీం చైల్డ్ లేబర్ ఆఫీసర్స్ తో కలిసి ఆళ్లగడ్డని మెయిన్ రోడ్, కందుకూరు రోడ్డు , కోవెలకుంట్ల రోడ్డు, నంద్యాల రోడ్డు ఏరియాలలో బట్టల షాపులు %౦%, మెకానిక్ షాపులలో చైల్డ్ లేబర్ గురించి తనిఖీలు చేయడం జరిగిందిబాల కార్మిక చట్టం అనేది పిల్లలను బలవంతంగా పని చేయించడం, వారి బాల్యాన్ని నాశనం చేయకుండా రక్షించే ఒక చట్టం. ఈ చట్టం 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను పనిలో నియమించడాన్ని నిషేధిస్తుంది. 14 సంవత్సరంలోపు పిల్లలను పని లో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరం,అలా పనిలో నియమించుకున్న వారు శిక్షర్హులు అవుతారని అవగాహన కల్పించారు.

# కాడెడ్లతో నాగలి పట్టి విత్తనం వేసిన జిల్లా కలెక్టర్





**అనంతపురం, ఉరవకొండ జూన్ 11 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
నియోజకవర్గంలోని కూడేరు మండలం కొర్రకోడు గ్రామం పరిధిలో "ఏరువాక పౌర్ణమి" సందర్భంగా వ్యవసాయ పొలంలో బుధవారం విత్తనం వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు పంటలను సాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందన్నారు.ఈ ఏడాది మంచి వర్షాలు రావాలని, పంటలు బాగా పండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి జేష్ఠ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా వ్యవహరిస్తున్నారని, ఈ రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజ చేస్తారన్నారు. సంస్కృతిలో భాగంగా పూజ చేసి మంచి వర్షాలు రావాలని మంచి పంటలు పండాలని వ్యవసాయానికి వాడే పరికరాలను, పశువులను శుభ్రం చేసి పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, ప్రతి జిల్లాలోనూ ఖరీఫ్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వేరుశనగ, ఇతర విత్తనాల పంపిణీ మొదలైందని, జిల్లాకు కేటాయించిన విత్తన పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేశామని, 2025-26వ సంవత్సరానికి సంబంధించి లక్ష్యాన్ని తయారు చేసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పలు రకాల రైతుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 40 శాతం వర్షం అధికంగా వచ్చే అవకాశం ఉందని, ఈ సంవత్సరం సకాలంలో వర్షం రావాలని కోరుకుంటున్నామన్నారు. గత ఏడాది కూడా 40 శాతం అధికంగా వర్షం కురవడం జరిగిందని, సకాలంలో కురువకపోయినా వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందన్నారు. ప్రతి రైతుకి ప్రభుత్వం నుంచి అండగా ఉంటామని, రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవి అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహంగాను రైతులకు మినీ కిట్స్ అందిస్తున్నామని, పలువురు రైతులకు రాగి, కంది మినీ కిట్స్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను, సాయిల్ హెల్త్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, కార్డు ఎన్జీవో నిర్మలారెడ్డి, ఏవో విజయ్ కుమార్, ఎంపీడీవో కుల్లాయి స్వామి, హౌసింగ్ ఏఈ అశోక్, ఏపీవో పోలేరయ్య, ఏవోలు బాల నాయక్, సోమశేఖర్, రాకేష్, అధికారులు, ఎంపిఈఓ, రైతులు తడితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా యాగంటిపల్లె శ్రీ పెద్దమ్మతల్లి దేవర మహోత్సవం

## 40 ఏళ్ల తర్వాత పెద్దమ్మ దేవర -బంధు,మిత్రులతో కిటకిటలాడిన యాగంటిపల్లె





**బనగానపల్లె.. జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యాగంటిపల్లె గ్రామంలో 40 ఏళ్ల అనంతరం మంగళ,బుధవారాల్లో నిర్వహించిన శ్రీ పెద్దమ్మతల్లి జాతర అత్యంత వైభవంగా జరిగింది. గ్రామం నడిబొడ్డున బొడ్డురాయి వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని కూర్చోబెట్టి సంప్రదాయం ప్రకారం బలిక్రతువు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కులాలకతీతంగా అన్ని కుటుంబాల వారు మేళతాళాలతో గండాదీపం, బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని,మొక్కుబడులు చెల్లించి శ్రీ పెద్దమ్మ తల్లి కృపకు పాత్రులు అయ్యారు.జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు దుగ్గిరెడ్డి పోలీసు సిబ్బంది యాగంటిపల్లిలో భారీ బందోబస్తు నిర్వహించారు. పెద్దమ్మతల్లి మండపం వద్ద, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసులు తీసుకున్న జాగ్రత్తల వల్ల జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.

# కూటమి ఏడాది సుపరిపాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..



**బనగానపల్లె..జూన్11(రిపబ్లిక్ న్యూస్)** బనగానపల్లె నియోజకవర్గంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి పెట్రోల్ బంక్ కూడలి వరకు నిర్వహించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గం లో ఒక సంవత్సర కాలంలో 560 కోట్ల రూపాయలతో అన్ని శాఖలకు సంబంధించి పనులు చేయడం జరిగింది.అనంతరం నిర్వహించిన సభలో ఏడాది కాలంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించిన సుపరిపాలన, సంక్షేమ - అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలపై ప్రజలకు వివరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో బనగానపల్లె నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి సవాల్ బనగానపల్లెలో మా గురించి మైక్ తీసుకుని మాట్లాడుతున్నావు బనగానపల్లెలో ఒక క్లాత్ మర్చంట్ అసోసియేషన్కు ఒక బిల్డింగ్ ఒక దొంగ పట్టా ఇప్పించావు నువ్వు,బనగానపల్లెలో మా ఇంటి దగ్గర ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ కు ఒక 1కోటి 70 లక్షలు కరెంటు బిల్లు కట్టిన ఘనత నాది నువ్వా మాట్లాడేది మీ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అభివృద్ధికి అడ్డం తగులుతున్నావు ఎవరు తప్పు చేసినా చట్టం కచ్చితంగా వారిని శిక్షిస్తుంది మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గంలో అవసరమైతే ఇంకా కోట్ల రూపాయలు నా సొంత డబ్బులను పెట్టి బనగానపల్లె నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.

# జూన్ 12 న నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు ప్రమాణ స్వీకారోత్సవం..



**రైతులకోసం వారి అభివృద్ధి లో అలుపెరుగని కృషిచేస్తా..**
**రైతులకు గిట్టుబాటు ధరలపై స్థానిక మంత్రితో పాటు సంబంధిత మంత్రులు, ప్రభుత్వం వరకు దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తా..**



**నంద్యాల..జూన్11(రిపబ్లిక్ న్యూస్):** గుంటుపల్లి హరిబాబు తండ్రి గుంటుపల్లి వెంకటేశ్వర్లు 1970 కర్నూలు జిల్లా ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి పనిచేశారు. 1994 నుండి చాబోలు సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 1995 నుండి రైతునగరం ఎంపీటీసీ మెంబర్ గా, మండల విప్ గా, కర్నూలు జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడిగా 2006 నుండి రైతునగరం గ్రామ సర్పంచ్ గా నంద్యాలు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడి గా,కర్నూలు జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా పనిచేశారు. 1980 నుండి 1987 వరకు నంద్యాల మండల సమితి కో ఆప్షన్ మెంబర్ గా వీరి తల్లి శ్రీమతి గుంటుపల్లి కోటేశ్వరమ్మ పని చేశారు. గుంటుపల్లి హరిబాబు 2020 తెలుగుదేశం పార్టీ రైతు విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2023 నుండి తెలుగు దేశం పార్టీ రైతువిబాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. చంద్ర బాబు నాయుడు 2023-24 సంవత్సరం ఎన్నిల ప్రచారంలో భాగంగా పలు నియోజకవర్గాల్లో పరిశీలకులుగా పని చేయడం జరిగింది. ప్రసుతం హరిబాబు మార్కాపురం నియోజకవర్గ పరిశీలకుడిగా పనిచేయుచున్నారు. నిరంతరం తెలుగుదేశం పార్టీ కోసం 40 సంవత్సరాలుగా సేవలందించిన హరి బాబు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పదవి లభించడంతో కార్యకర్తలు నాయకుల సంతోషాలు పెద్ద ఎత్తున సంబరాలు,ఆనందాలు మిన్నంట్టాయి



## వ్యక్తిత్వం..

అయిన వాడు ఉంటే మనం ఎక్కడున్నా మనకు లోటు ఉండదనే చందంగా రైతుల కష్టాలు,ఇబ్బందులు నేరుగా చాలా దగ్గరగా చూసిన నాయకుకుడు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు పొలాలు వారి సేద్యం ఆరుగాలాలు కష్టించి పండించే దగ్గర నుండి పంటను అమ్మే దాకా రైతులు ఎన్ని రకాలుగా ఇబ్బందులను,కష్టాలను ఎదుర్కొంటారనే దానిపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా రైతులకు అనుకూలంగా వారిని లాభాల బాటలో ముందుకు తీసుకొని పోయేందుకు గుంటుపల్లి హరిబాబు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మన్ననలు పొందుతారని కొందరు రైతులతో పాటు,గుంటుపల్లి హరిబాబు తో అత్యంత సన్నిహితంగా మెలిగే తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వారి సహృదయం,వారి ధాత్రుత్వం గురించి ఎరిగిన మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరి నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు ఒక వైపు తెలుగు దేశం పార్టీ గుంటుపల్లి హరిబాబుకు పార్టీ పై ఉన్న విధేయతను, క్రమశిక్షణ ను గుర్తించి మార్కెట్ యార్డు చైర్మన్ గా అవకాశం ఇచ్చింది అదేవిధంగా చైర్మన్ గా తన పని విధానం ద్వారా అధిష్టానంతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు న్యాయ,మైనారిటీ శాఖ మంత్రి ఫరుక్ మన్ననలు పొంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తారని అందుకు వారితో పాటు వారి కమిటీ సభ్యులు,సంబంధిత అధికారులు తోడ్పాటును అందించి మరొక సారి నంద్యాల మార్కెట్ యార్డు కు మంచి పేరు తెస్తారని,మార్కెట్ యార్డు ను అభివృద్ధి బాటలో తీసుకొని వెళ్తారని ఆశిద్దాం.

**ఈసందర్భంగా గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తనకు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, మంత్రి యువ నాయకులు లోకేష్ కు, స్థానిక న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు.తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేస్తానాని రైతులకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలపై నిరంతరం సహాయం సహకారాలు అందిస్తానని కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్న పేరును మరోసారి బలపరు స్తానన్నారు.**

గుంటుపల్లి హరిబాబు మార్కెట్ యార్డు చైర్మన్ గా ప్రమాన స్వీకారం చేస్తున్నందుకు శుభాకాంక్షలు గుంటుపల్లి హరిబాబు తో నాకు చాలా సంవత్సరాలుగా స్నేహం ఉంది ఆయన అందరితో చాలా ఆప్యాయతతో పలకరించి మాట్లాడే స్వభావం ఉన్న వ్యక్తి ఎంతో మందికి ఎన్నోరకాలుగా సహాయాన్ని అందించిన మంచి మనసున్న వ్యక్తి చేసిన సహాయాన్ని మరో చేతికి కూడా తెలియనివ్వని ఉదార స్వభావం కలవాడు..



**కోమల మధు మోహన్ రెడ్డి..**
**టీడీపీ నాయకులు**

గత వైసిపి ప్రభుత్వంలో రైతులను ఏమాత్రం పట్టించు కోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తుంది. గతంలో ఎన్నోరకాల పదవులు చేసి ప్రజలకు, రైతులకు సేవచేసి మంచి పేరు తెచ్చుకున్న గుంటుపల్లి హరిబాబు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గాప్రమాన స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టబోతున్నారు వారికి శుభాకాంక్షలు..



**సత్తార్ లక్ష్మి రెడ్డి**
**తెలుగుదేశం పార్టీ నాయకులు**

మార్కెట్ యార్డుకు చైర్మన్ గా ప్రమాన స్వీకారం చేయ బోతున్న గుంటుపల్లి హరిబాబు కు శుభాకాంక్షలు ..రైతుల పట్ల వారి కష్ట సుఖాలను బాగా దగ్గరగా చూసిన నాయకునిగా అనుభవం ఉన్న వ్యక్తి కాబట్టి రైతులకు బాగానే చేస్తారు.



**ఏ.సుబ్బయ్య..**
**రైతు**

# జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్యకు సహకరిస్తాం..!

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ



**నంద్యాల జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు తమ సహకారం తప్పనిసరిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని,జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం ఇస్తామని చెప్పారని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. రానున్న రోజుల్లో పాత్రికేయుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య పొందడం హక్కుగా భావిస్తున్నామన్నారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న రిపోర్టర్స్ క్షేమం కోసం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ముందుంటుందన్నారు. వార్తల సేకరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐఆర్ఏ అండగా నిలుస్తుందని ఐఆర్ఏ జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా అన్నారు. స్వేచ్ఛగా జీవించడంతో పాటు స్వేచ్ఛగా వార్తలు రాయడం కూడా ప్రాథమిక హక్కుగా భావిస్తున్నామన్నారు. అందుకే ఐఆర్ఏ అంటే విలేకరుల సంక్షేమానికి గుర్తుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐఆర్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు,జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రంధాలయం తనిఖీ

**నంద్యాల జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్) :** శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయం-నంద్యాల ను కె.ప్రకాష్, కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ-కర్నూలు (ఉమ్మడి కర్నూలు జిల్లా) వారు ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. తనిఖీలో భాగంగా రికార్డులను, గ్రంథాలయ ప్రాంగణంను పరిశీలించారు. తదుపరి గ్రంథాలయ అభివృద్ధి కొరకు నంద్యాల పురపాలక మరియు పంచాయతీ కార్యాలయ అధికారులను కలిసి గ్రంథాలయ సంస్థకు జమ కావలసిన సెస్సు ను సత్వర కాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రంథాలయ పాఠకులతో ముచ్చటించి వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు. తదుపరి గ్రంథాలయ పార్కింగ్ ఆవరణములో పాఠకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ గ్రంథాలయాధికారి ఆర్.ఈ.శ్రీధర్, విశ్రాంత గ్రంథాలయాధికారి పి.రాఘవరెడ్డి, పాఠకులు లక్ష్మన్న, ప్రదీప్ కుమార్, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

### జన సైనికుడు ఎస్.కె ఆజారుద్దీన్

## కుమారుడినీ ఆశీర్వదించిన ఉదయభాను




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్11 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ భవానీపురంలో జన సైనికుడు ఎస్.కె ఆజారుద్దీన్ కుమారుడినీ ఆశీర్వదించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు తిరుపతి అనూష సురేష్, మరియు కుటమి నాయకులు పాల్గొన్నారు.

## శేషం ప్రసాద్ సోదరుడు నాగేశ్వరరావును పరామర్శించిన ఉదయభాను




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్11 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణం, సత్యనారాయణపురం, మాజీ కౌన్సిలర్ శేషం ప్రసాద్ సోదరుడు నాగేశ్వరరావు కుమారుడు శేషం శ్రీనివాసరావు ఇటీవల ఆకస్మికంగా మరణించారన్న విషయానికి చింతిస్తూ వారి స్వగృహంకు వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను.

## వృద్ధురాలు తప్పిపోయి సికింద్రాబాద్ లో ఉన్న ఆశ్రమం నందు ఉన్నది



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
పై ఫోటోలో ఉన్న వృద్ధురాలు తప్పిపోయి సికింద్రాబాద్ లో ఉన్న ఒక ఆశ్రమం నందు ఉన్నది ఆమె పేరు తిరుపతమ్మ నందిగామ అని చెబుతుంది తన కుమార్తె పేరు మేజర్ల శివనాగు అని చెబుతుంది కావున ఎవరికైనా తెలిసిన యెడల పోలీస్ వారికి తెలియజేయగలరు.

### అనిగండ్లపాడు గ్రామంలో 50.00 లక్షల రూపాయల నిర్మాణ వ్యయంతో సిసి రోడ్లు,

## 14 లక్షల రూపాయల వ్యయంతో గోకులం షెడ్డు లను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో ఉపాధి హామీ నిధులతో 50.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను,14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 6 గోకులం షెడ్లనుశాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రాజెక్టు నాణ్యతతో, సమయపాలనతో పూర్తికావడం విశేషం. ఈ రహదారి ద్వారా స్థానికుల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ,ప్రతి పల్లె అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. ప్రభుత్వం తరఫున మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల, పశువుల అభివృద్ధికోసం చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని అన్నారు.రైతులకు బాసటగా కూటమి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,నాయకులు, అధికారులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం తొర్రగుడిపాడు గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 25.00 లక్షలతో %=దీ% రోడ్డు నుండి బరియల్ గ్రౌండ్ వరకు మరియు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అదే విధంగా రామిరెడ్డిపల్లి గ్రామంలో గోకులం షెడ్డు ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.గతంలో గ్రామాలు, పట్టణాలలోని రోడ్లన్నీ గుంతల మయంగా తయారయ్యాయి అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లన్నీటిని నూతనంగా నిర్మిస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎక్కువగా అభివృద్ధి జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్నె కళావతి, తోట నాగమల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చెరుకూరి హైమారావు, బవ్వాజి భాస్కరరావు, ఉప్పుకొండూరి గురుప్రసాద్, గింజపల్లి శ్రీను,బెల్లంకోటేశ్వరరావు,గాంధీ, సూరంపల్లి అప్పారావు, నాగేశ్వరరావు, తాళ్లూరి నరసింహారావు, పల్లెపోగు ప్రభుదాస్, మన్నేపల్లి వినయ్, మందా రమేష్, రుద్రవరం వెంకటేశ్వరరావు,వెంకన్న, బ్రహ్మం, చిన్నరాయుడు, నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల సమస్యలపై ఎండోమెంట్ కమిషనర్ కి విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు.



**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
మైలవరం నియోజకవర్గ పరిధిలోని దేవాలయ సమస్యలపై స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఎండోమెంట్ కమిషనర్ రామచంద్రమోహన్ కి వినతిపత్రం అందజేశారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యాలయంలో ఆయన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బుధవారం కలిశారు. పలు దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు, దేవాలయ ఆర్.ఎస్ నెంబరులో ఉన్న వెల్లటూరు శివారు భీమవరప్పాడులో రైతుల భూములు 20 ఎకరాలకు సంబంధించి ఎన్.ఓ.సి జారీ చేయాలని కోరారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామం లో గ్రామ పార్టీ నాయకులు అరిగేల ఆదాం సోదరుని కుమారుడు వెంకట్రావు కుమార్తె అన్నప్రాసన కార్యక్రమం రోజు డాక్టర్ జగన్మోహనరావు అందుబాటు లో లేని కారణంగా ఈ రోజు వారి నివాసానికి పార్టీ నాయకులతో కలసి చిన్నారిని ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## సేంద్రియ ఎరువుల గుంతలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

### - 16 వేల గుంతలకు ఈ నెలలో గ్రౌండింగ్ మేళా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
పారిశుద్ధ్యం సమస్యకు చెక్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బహుళ ప్రయోజనాలున్న సేంద్రియ ఎరువుల గుంతల నిర్మాణ పనులు ప్రారంభానికి ఈ నెలలో మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు, పథకం అనుసంధానంతో చేపడుతున్న పనుల్లో పురోగతిపై కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ఆర్డీవోలు, ఎంపీడీవోలు,ఇతర క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సేంద్రియ ఎరువుల గుంతల (కంపోస్ట్ పిట్) పై పెద్దఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో తొలివిడత మంజూరైన 16 వేల గుంతల ఏర్పాటుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. కంపోస్టు పిట్‌లలో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును మిద్దె తోటలకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. అదే విధంగా కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు ఈ నెల 20వ తేదీలోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి జిల్లాలో 2025-26 కు గాను 80 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 27.99 లక్షల పనిదినాలు పూర్తయ్యాయని. గ్రామం, మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన కనీస వేతనం రూ.307 ఉపాధి హామీ శ్రామికులకు లభించేలా పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న పంట కుంటలు, ఉద్యాన పంటల సాగుపైనా కలెక్టర్ లక్ష్మీశ సమీక్షించి,లక్ష్యాలను చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము పాల్గొన్నారు. క్షేత్రస్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

## నూతన కార్యనిర్వహణాధికారిగా సురేష్ నియామకం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**కమిషనర్ దేవాదాయ ధర్మదాయ శాఖ గొల్లపూడి విజయవాడ వారి ఉత్తర్వులను అనుసరించి, నందిగామ పట్టణంలో వేంచేసియున్న శుక శ్యామలంబ సహిత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,నందిగామ కు%శు%.సురేష్ కార్యనిర్వహణ అధికారిగా,అదనపు భాధ్యతలతో నేడు 11.06.2025 రోజునస్వామివారిని దర్శించుకుని బాధ్యతలు స్వీకరించారు.అనంతరం అర్చకులు ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించారు.

## పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో కార్మిక భద్రత అంతే ముఖ్యం -మంత్రి వాసంశెట్టి సుభాష్








**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
కార్మిక భద్రతా ప్రమాణాలను ముందుకు తీసుకెళ్లేందుకు, %దీ*ూ% విజయవాడ శాఖ వారు "సామర్థ్యాభివృద్ధి కార్యక్రమం మరియు గట్టి భద్రతా ఆడిట్ శిక్షణ (%*ూ% 14489:2018 ప్రకారం)" కార్యక్రమాన్ని బుధవారం విజయవాడలోని హయత్ ప్లేస్ హోటల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్మిక శాఖ కమిషనర్ ఎం.వి.శేషగిరి బాబు మరియు %దీ*ూ% విజయవాడ శాఖ కార్యాలయ డైరెక్టర్ మరియు హెడ్ శ్రీమతి ప్రేమ్ సజని పాట్నాల హాజరయ్యారు.రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, %దీ*ూ% వారు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం వలన అధికారులకు పరిశ్రమల సురక్ష పద్ధతుల తనిఖీ కొరకు వారు అనుసరిస్తున్న విధానాలపై మరింత అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల వ్యవధిలోనే కొన్ని ప్రమాదాలు జరిగాయని, అందులోను సినర్జీ కంపెనీ లో భారిస్థాయిలో ప్రాణనష్టం జరిగిందని, ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాలపై నివేదిక ఇవ్వాలని వసుధా మిశ్రా కమిటీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నియమించిన విషయాన్నీ గుర్తుచేసారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఎలా నివారించాలి అని ఆలోచిస్తున్న సమయంలో పలు అధికారుల చొరవతో అవసరమైన చర్యలన్నీ చేపట్టామని, ప్రమాద నివారణ కొరకు ఏర్పాటు చేయాల్సిన ప్రతి కార్యక్రమాన్ని వేగవంతంగా అధికారులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి ఎంతముఖ్యమో కార్మికుల యొక్క ఆరోగ్యం, భద్రత మరియు వారి నైపుణ్యాలను పెంచే భాధ్యత కూడా అంతే ముఖ్యమన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న %దీ*ూ% శాఖ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందనన్నారు.
కార్మిక శాఖ కమిషనర్ ఎం.వి. శేషగిరి బాబు మాట్లాడుతూ, %దీ*ూ% రూపొందించిన విధానాలు, %*ూ% 14489: 2018 ప్రకారం భద్రతా చర్యలు గురించి వివరించారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించినట్లయితే వారు ప్రమాదాల గురించి ఆలోచించకుండా ఉత్పాదకతను పెంపొందించే దిశగా పనిచేస్తారని తెలిపారు. పటిష్టమైన సురక్ష పద్ధతులను అవలంబించడం వలన పరిశ్రమల యాజమాన్యానికి ఆస్తి నష్టం మరియు ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్త వహించవచ్చని పరిశ్రమల యాజమాన్యం కూడా సురక్షిత పద్ధతులను అమలు చేసే విధానాలలో ఎలాంటి అశ్రద్ధ వహించాకూడదని అన్నారు. అధికారులు పరిశ్రమలలో ఎలాంటి సురక్షా పద్ధతులను అవలంబిస్తున్నారు,ఏయే ప్రదేశాలలో అమలుచేస్తున్నారు వంటి అంశాలపై క్షుణ్ణమైన తనిఖీ నిర్వహించాలని సూచించారు. అటు పరిశ్రమలు, కార్మికులు ఇటు అధికారులు అందరూ సమన్వయం తో సురక్షిత విధానాలను అవలంబించడం ద్వారా ప్రమాదాలను నివారించి ఉత్పాదకతను పెంపొందించవచ్చు అని తెలిపారు.
విజయవాడ శాఖ కార్యాలయ డైరెక్టర్ మరియు హెడ్ శ్రీమతి ప్రేమ్ సజని పాట్నాల, కార్మిక భద్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నిపుణురాలు శ్రీమతి భావనా కస్తూరియా వ్యక్తిగత రక్షణ పరికరాలు (%ఱూ%) ఎంపిక మరియు ప్రమాదకరమైన పని వాతావరణాన్ని నివారించేందుకు భద్రతా పరికరాల ప్రమాణాలు పెంచవలసిన రంగులు, గుర్తులు, ప్రమాద నివారణ ట్యాగ్ గురించి సమగ్ర వివరణ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నరేంద్ర %*ూ% 14489:2018 ప్రకారం భద్రతా ఆడిట్ నిర్వహణపై సమగ్ర శిక్షణను అందించారు. %దీ*ూ% దక్షిణ ప్రాంత మాజీ ఉప డైరెక్టర్ జనరల్ యు.ఎస్.పి. యాదవ్, ఆడిట్ విధానాలు మరియు ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో వివరణాత్మకంగా మాట్లాడారు. సుమారు 45 మంది ప్రముఖ ప్రతినిధులు, పరిశ్రమల ప్రాముఖ్యత కలిగిన వ్యక్తులు, %దీ*ూ% అధికార ప్రతినిధులు కార్మిక భద్రతను ప్రోత్సహించే భారతీయ ప్రమాణాలు గురించి విస్తృతంగా చర్చించారు.కార్యక్రమంలో భాగంగా కర్మాగార శాఖ వారు %శాజఱూ% వారి సహకారంతో రూపొందించిన "%ఱుఖీతీఱవం%" యాప్ ను రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ యాప్ మొదటి దశలో బాగంగా థర్డ్ పార్టీ సేవలను అనగా తనిఖీ, పరికరాల పర్యవేక్షణ వంటి సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు కర్మాగార శాఖ డైరెక్టర్ శ్రీమతి.యస్.ఉషశ్రీ తెలిపారు.

## ఎఐపిఎస్ఏ -జివి జెబి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా

# గ్రామీణ ప్రాంతాల్లో శాటిలైట్ ద్వారా ప్రీ స్కూల్స్

### పైసా పెట్టుబడి లేకుండా గ్రామీణ మహిళలకు ఉపాధి -చిన్నారులకు కార్పొరేట్ విద్య



**విజయవాడ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఆలిండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డైరెక్టర్ ఆగస్టీన్ అన్నారు. మంగళవారం స్థానిక విజయవాడ గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో ఆలిండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ %ఆ% గ్రామీణ విద్యా జ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్యను శాటిలైట్ డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఇంటర్ నెట్ అవసరం లేకుండా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి తరహాలో విద్యను కేరళలో అందిస్తున్నట్లు ఆగస్టీన్ తెలిపారు. విద్యార్థులకు కీలకమైన మైన ప్రీప్రైమరి స్కూల్ విద్యని విద్యను శాటిలైట్ ద్వారా డిజిటల్ టెక్నాలజీ సహాయంతో స్థానిక గ్రామీణ మహిళలు అందిస్తారని తెలిపారు. అందుకు అవసరమైన శిక్షణ స్థానిక మహిళలకు అందిస్తామని అంతే కాకుండా మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడగలుగుతారని అన్నారు. (ఎఐపిఎస్ఏ), న్యూ ఢిల్లీ నుండి మహిళలకు నర్సరీ టీచర్స్ ఉద్యోగ సృజనదారులుగా మారేందుకు జీవితకాల అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం గ్రామీణ విద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎఐపిఎస్ఏ), మహిళల స్వయం ఉపాధి పథకంలో భాగంగా. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో 3000 ప్రీ-స్కూల్స్ ప్రారంభించే అవకాశాన్ని అందిస్తోంది,ఈ ప్రాజెక్టును గ్రామీణవిద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ తో భాగస్వామ్యంలో అమలు చేస్తుందన్నారు. ప్రతీ స్కూల్ కి రూ.3,00,000/- ఆర్థిక సహాయాన్ని ఎఐపిఎస్ఏ అందిస్తుందని తెలిపారు. నర్సరీ నుండి 1వ తరగతి వరకు పిల్లలకు డిజిటల్ విద్యాబోధన ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు ఈ అవకాశం వినియోగించు కోవాలని కోరారు. మహిళలకు ఇంటర్మీడియట్ ఎంటీటీసి డి.ఈఎల్.ఈడీ డిగ్రీ (ఏదైనా విభాగంలో) అర్హత కలిగిన వారం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మహిళలకు అందించబడే సహాయం ఉపాధి అవకాశాలు (ప్లే-స్కూల్ లీడర్లుగా) టీచర్ ట్రైనింగ్ లో సహాయం యుజిసిఆమోదిత విశ్వవిద్యాలయం నుండి సర్టిఫికేషన్ లభిస్తుందన్నారు. మీ స్వంత ప్రీ-స్కూల్ను ప్రారంభించాలని లేదా టీచర్ గా పని చేయాలని ఆసక్తి గల మహిళలు దిగువ అడ్రస్ లేదా ఇమెయిల్ కి అప్లై చేయవచ్చునని తెలిపారు

**సంప్రదించాల్సిన వివరాలు:**
**91 7012403800**
**allindiaprivateschools@gmail.com**
**www.allindiaprivateschools.org**
ఈ కార్యక్రమంలో ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "ఏరువాక పౌర్ణమి" పండుగను ప్రారంభించిన జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా...









**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
వ్యవసాయ ప్రధానమైన మన ఎన్ టి ఆర్ జిల్లాలో తొలకరిలో తొలిగా మరీ ముఖ్యంగా దుక్కికి శ్రీ కారం చుట్టే ఎంతో ముఖ్యమైన "ఏరువాక పౌర్ణమి" పండుగను ఈ రోజు జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యములో ఇబ్రహీంపట్నం మండలము జూపూడి గ్రామములో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనముగా,సాంప్రదాయ బద్ధంగా జరపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి,ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ,భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ, ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చినట్లైతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు రైతుకు కొంత లాభసాటిగా ఉంటుందని సూచించారు. వ్యవసాయ కూలీల కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్,జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80% రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి డి. యమ్.ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు.రామినేని రాజా,మండల పార్టీ ప్రెసిడెంట్ , శ్రీమతి కాకి దేవమాత, జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజా పతినిధులు పాల్గొన్నారు. పి. యమ్.సుబానీ,డిస్ట్రక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు,ఎమ్. శ్రీనివాసరావుగారు, వ్యవసాయ సహాయ సంచాలకులు,మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, శ్రీమతి డి. శైలజ, మండల వ్యవసాయ అధికారిణి, ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లెపండుగ కార్యక్రమం.

### నందిగామ నియోజకవర్గంలో చంద్రర్లపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు 64 లక్షల రూపాయల సీసీ రోడ్డును ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బుధవారం నాడు చందర్లపాడులో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుంది. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపట్టాం అన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారు.అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీ నేతలు,కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గోకులం షెడ్ ను ప్రారంభించడం జరిగినది

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

**17 కోట్లతో పూర్తి చేసిన ప్రాజెక్టు రైతులకు అంకితం**

**రూ.9,300 విలువైన విత్తనాన్ని 3,720 సబ్సిడీతో అందజేత**

**రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**శ్రీ సత్యసాయి,ధర్మవరం జూన్ 11 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
నియోజకవర్గంలోని తుమ్మల గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం రూరల్ మండలంలోని గొట్లూరు గ్రామం, తుమ్మల గ్రామాల్లో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి స్థానిక రైతులతో కలిసి పుడమితల్లికి పూజలు నిర్వహించారు. ఖరీఫ్ 2025 సాగుకు దుక్కి దున్నినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ఏరువాక పౌర్ణమి మన సంప్రదాయానికి ప్రతీక, రైతులు సంప్రదాయాలను కొనసాగించడమే కాకుండా, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మెరుగైన దిగుబడులు సాధించాలన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసే అవకాశం ఉండటం వలన రైతులకు శుభపరిణామమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. స్థానిక అంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఖరీఫ్ 2025 సీజన్ కు ముందుగా నాణ్యమైన విత్తనాల పంపిణీ ద్వారా రైతులకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఒక్కో క్వింటా 9,300 విలువైన విత్తనాలను ప్రభుత్వం 3,720 సబ్సిడీతో అందిస్తోందన్నారు. రైతు సేవా కేంద్రాల వద్ద కృషి యాప్ ద్వారా బయోమెట్రిక్ ఆధారితంగా పంపిణీ జరుగుతోందన్నారు అలాగే ఖరీఫ్ 2025లో రైతులకు ఉలవలు 300 క్వింటాళ్లు, మినుములు 100 క్వింటాళు , అలసందలు: 100 క్వింటాళ్లు, కొర్ర 11 క్వింటాళ్లు, కందులు 34,925 మినీకిట్లు, రాగులు 3,700 మినీకిట్లు, మరిన్ని పంటల విత్తనాలు అందించనున్నారు. నియోజకవర్గంలో 17 కోట్లతో పూర్తైన ప్రాజెక్టు రైతుల సహకారంతో విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్, ఎంపీడీవో సాయి మనోహర్, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ అనుష, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ, సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ కోర్సులో అడ్మిషన్లకు ఏపీఎన్ సెట్-2025 నిర్వహణ

**దరఖాస్తులు 20.06.2025 వరకు స్వీకరణ**

**06 జూలై న ఏపీఎన్ సెట్-2025 ప్రవేశ పరీక్ష**

**డాక్టర్ పి. చంద్రశేఖర్, ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్**



**విజయవాడ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూడ్)**
ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ కు మంచి ఉపాధి అవకాశాలు, ఆదరణ ఉన్నాయని నర్సింగ్ కోర్సు చేసేవారికి ఇదొక మంచి అవకాశమని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలియజేశారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం ఆవరణలో ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను 12వ వైస్ చాన్స్ లర్ గా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం కు వచ్చానన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు లో అడ్మిషన్లకు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ తెలియజేసిందని అందుకు అనుగుణంగా మే 27, 2025 న నోటిపికేషన్ విడుదల చేసామన్నారు. జూలై 6, 2025 ఏపీఎన్ సెట్ %-% 2025 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సులో 2025-26 సంవత్సరం ప్రవేశాలకుగాను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ధరఖాస్తులను 28.05.2025 నుండి 20.06.2025 వరకు స్వీకరిస్తున్నామన్నారు. చివరి రోజు 20.06.2025 న ఆన్ లైన్ ధరఖాస్తులను సాయంత్రం 6 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. గతంలో ఈఏపీఎమ్ సెట్ ఫలితాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరిగేదన్నారు. రాష్ట్రంలో 13,710 నర్సింగ్ సీట్లు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, మున్ముందు ఇవి 15000 వరకు పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. జూలై 1 న బీసీ రాయ్ దినోత్సవం సందర్భంగా పాటించే జాతీయ డాక్టర్ల దినోత్సవం నాడు పది మంది ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు అవార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ కు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో నర్సుల కొరత మనకు చాలా ఉందని, ఇక్కడ నర్సింగ్ కోర్సు చేసి చాలా మంది విదేశాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా అక్కడ పనిచేయడానికి ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాలకు,జర్మనీ దేశాలకు వెళ్లుతున్నారన్నారు. సంవత్సరానికి 3 లక్షల వరకు ఆదాయం వీరికి వస్తుందన్నారు. నర్సింగ్ లో ఇతర దేశాల్లో అధిక జీతాలకు మన విద్యార్థులు పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో ఇతర దేశాల భాషలు కూడా నేర్పిస్తున్నారన్నారు. నర్సింగ్ సెట్ లో 100 మార్కులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంగ్లీషు,నర్సింగ్ ఆప్టిట్యూడ్ టెస్ట్,బోటనీ,జువాలజీ, కెమిస్ట్రీ,ఫిజిక్స్ సబ్జెక్టులుగా ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల వారు కూడా దరఖాస్తు చేస్తారు కనుక 15 వేల వరకు అప్లికేషన్స్ వస్తాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం 1000 మందికి 3 మంది నర్సులు ఉండాలని, మన దేశంలో1.9 మంది నర్సులు (దాదాపు 2 మంది) మాత్రమే ఉన్నారన్నారు. నర్సింగ్ కు ప్రపంచ వ్యాప్తంగా మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సీహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ నర్సింగ్ పరీక్ష 100 మార్కులకు తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ఉంటుందని ఏ భాషలో అయినా రాయొచ్చన్నారు. ఇంటర్మీడియెట్ లెవల్లో ఒక్కో సబ్జెక్ట్ కు 20 మార్కులు చొప్పున బయాలజీ,ఫిజిక్స్, కెమిస్ట్రీ,ఇంగ్లీషు,నర్సింగ్ కు సంబంధించి రాష్ట్ర,సెంట్రల్ సిలబస్ నుంచి ప్రశ్నలు ఉంటాయని,నెగిటివ్ మార్కులు లేవన్నారు. కంప్యూటర్ అలవాటు లేనివారికి వారం రోజుల పాటు మాక్ టెస్ట్లు నిర్వహిస్తామన్నారు.
మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ http://drntr.uhsap.in ను సంప్రదించి, ధరఖాస్తు చేయొచ్చు..

# రావూరి సాయి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పరామర్శ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామం నందు బుధవారం నాడు తెదేపా సీనియర్ నేత రావూరి సాయి సతీమణి పార్థివదేహాన్ని తెదేపా నేతలతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.

### జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ నాడు జరుపుకునే వేడుక ఏరువాక కార్యక్రమంలో ఎద్దుల బండి పై ప్రత్యేక ఆకర్షణగా విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.





**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, నందిగామ ప్రతినిధి,జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)** ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య చందర్లపాడు మరియు నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొని దుక్కి దున్నారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఏరు అంటే ఎద్దులను నాగలికి కట్టి దున్నడానికి సిద్ధం చేయడం అని అర్థం. ఈ రోజు రైతులు కాడెద్దులను కడిగి వాటి కొమ్ములకు రంగులు పూసి, మెడలో గజ్జెలు,గంటలతో అలంకరిస్తారు.ఎడ్లకు కట్టే కాడిని పూజించి,ఎద్దులకు భక్షాలు తినిపిస్తారు. పొలాలకు వెళ్లి భూతల్లికి పూజలు చేసి దుక్కిదున్నడం ప్రారంభిస్తారు. తొలకరి జల్లుల ఆగమనంతో రైతులు ఆనందోత్సాహాల మధ్య వ్యవసాయ పనులు మొదలు పెడతారని తెలియజేశారు. ఏరువాక పౌర్ణమిలో ఎద్దుల బండిపై ప్రత్యేక ఆకర్షణగా తంగిరాల సౌమ్య నిలిచారు. కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్ అధికారులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి..

### -ఏపీడబ్ల్యూజేఎఫ్ నందిగామ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో కొంతమంది జర్నలిస్టు లపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఆకుల వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో వచ్చి నందిగామ ఆర్డీవో బాలకృష్ణను కలిసి జర్నలిస్టు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా నాయకులు ఆకుల వెంకటనారాయణ మాట్లాడుతూ నందిగామలో కొంతమంది విలేకరులపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నందిగామలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వంలో తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టు రక్షణ కొరకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కమిటీలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీబీజేఏలకు ప్రాతినిధ్యం కల్పించిందని తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు హోమ్ మంత్రి శాఖ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ జిల్లా పోలీసు అధికారులతో కూడిన కమిటీలు నామమాత్రంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కు 50 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. మీడియా అకాడమీ బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేట సమాచార శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అవార్డులను కొన్ని సంవత్సరాలకు ఇవ్వడం లేదని తక్షణమే జర్నలిస్టుల అవార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జర్నలిస్టులకు కార్మిక బీమా సదుపాయం గుర్తింపు చేయాలని ఆరోగ్య భీమా సదుపాయం కూడా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు వయ్సొభారం నిండిన తర్వాత వారి యొక్క స్థితిగతులను అవసరాలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రాల్లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. ది న్యూ ఇండియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పటాన్ మీరా హుస్సేన్ ఖాన్ జర్నలిస్టుల ఆందోళనకు సంఘీభావం తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ నాయకులు శ్రీనివాసరావు, మీడియా ప్రతినిధులు అనిల్, సురేష్,ఖుద్ధ్సు,చందు, రాజు, సాంబప, నరసింహ, మీరా, సీత రామ్, రాజా హనుమంతరావు పాల్గొన్నారు.